
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు
శుక్రవారం 13.01.2023









మానుకోటకు సీఎం కేసీఆర్
వరాల జల్లు

- మహబూబాబాద్‌కు రూ.50 కోట్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మున్సిపాల్టీలకు తలా రూ.25 కోట్లను మంజూరు చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. గురువారం మధ్యాహ్నం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టరేట్ సముదాయంతోపాటు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కేసీఆర్ మాట్లాడుతూ మున్సిపాల్టీలకు ఇచ్చిన నిధులతో పట్టణాభివృద్ధికి మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే ఖరారు చేసి పనులు ప్రారంభించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మహబూబాబాద్‌కు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రారంభమవుతుందన్నారు. జిల్లాలో 461 గ్రామపంచాయతీలున్నాయని, ఇందులో తెలంగాణ వచ్చాకనే 283 గ్రామాలను పంచాయతీలుగా చేశామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆదిలాబాద్ జిల్లాలో మావో నాటే.. మావో రాజే.. అన్న నినాదంతో గోండు బిడ్డలు పోరాటం చేశారన్నారు. లంబాడీ బిడ్డలు తండాలను గ్రామపంచాయతీలు చేయాలని డిమాండ్ చేస్తే పెద్ద ఎత్తున కొత్త పంచాయతీలను చేశామన్నారు. రాష్ట్రం చాలా మంచి అభివృద్ధి దశలో వుందని, ఈరోజు 33 మెడికల్ కాలేజీలు పెట్టుకున్నం, మహబూబాబాద్‌లో కూడా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకున్నామన్నారు.

సిఎం కేసీఆర్ 'నూకల' జపం

స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నూకల రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాలను వరంగల్, మహబూబాబాద్ పట్టణాల్లో రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని సిఎం కేసీఆర్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఎమ్మెల్యేల ఫోరం పెట్టిన నేత నూకల రామచంద్రారెడ్డి అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని కోరుకున్న నేత 'నూకల' అని కొనియాడారు. ఎంతో మందికి పివి నర్సింహారావు గురువైతే, పివికి 'నూకల' గురువన్నారు. 'నూకల' పుట్టిన గడ్డ మహబూబాబాద్ అని, తనకు మంత్రి పదవి ఇచ్చినా పివి నర్సింహారావుకు మంత్రి పదవి ఇస్తేనే నేను మంత్రి పదవి తీసుకుంటానని చెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. త్వరలో నూకల రామచంద్రారెడ్డి పేరును ఒక విద్యాసంస్థకు పెడుతామన్నారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఛీఫ్ సెక్రటరీ శాంతకుమారి, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టి. రవీందర్‌రావు, ఎంపీలు మాలోత్ కవిత, పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు డిఎస్ రెడ్యానాయక్, డాక్టర్ టి. రాజయ్య, శంకర్‌నాయక్, హరిప్రియానాయక్, చల్లా ధర్మారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్క సుమన్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జడ్పీ ఛైర్‌పర్సన్లు ఆంగోతు బిందు, గండ్ర జ్యోతి, కలెక్టర్ శశాంక్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై కేంద్రం కపట ప్రేమ



- గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కేసీఆర్ చలవే
- ఊపిరి ఉన్నంతవరకు కేసీఆర్ వెంటే ఉంటా : మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

'గిరిజన రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం కపట ప్రేమ నటిస్తున్నది. గిరిజనుల రిజర్వేషన్ ఆరు నుంచి 10 శాతానికి పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే. నా ఊపిరి ఉన్నంతవరకు కేసీఆర్ వెంటే ఉంటాను. ప్రజా సేవే నా లక్ష్యం.' అని రాష్ట్ర గిరిజన, హహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు గురువారం కేసీఆర్ కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సత్యవతి రాథోడ్ మాట్లాడారు. కేసీఆర్ విజన్ తోనే మానుకోట జిల్లా అభివద్ధి చెందుతుందన్నారు. మానుకోట అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుందని అన్నారు. మానుకోటను జిల్లా కేంద్రంగా ప్రకటించడమే గాక రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, టీచింగ్ కళాశాలలు ఇచ్చి 150 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు అవకాశం కల్పించిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. పూర్తిగా వెనుకబడిన మానుకోటలో గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. గతంతో పోలిస్తే విద్య, వైద్యం, రోడ్లు, తాగునీటి రంగాల్లో ఎంతో అభివద్ధి సాధించామని తెలిపారు. మహిళలు బిందెలు పట్టుకుని రోడ్డుమీద నిలబడే పరిస్థితి లేదన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీళ్ల ద్వారా చెరువులు వేసవిలో కూడా పొంగిపొర్లుతున్నాయని అన్నారు. మానుకోటకు రెండు జాతీయ రహదారులు ఉన్నాయని అన్నారు. పాలేరు, ఆకేరు, మున్నేరు వాగులలో చెక్ డ్యాములు నిర్మించి సాగునీటికి నీళ్లు ఇస్తున్నామని అన్నారు. గిరిజనులు, పేదలు అధికంగా ఉన్న మానుకోట జిల్లా అభివద్ధికి ఆదివాసి గూడాలను, తండాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించారని తెలిపారు. అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు, వైకుంఠధామాలు, నర్సరీలు నిర్మించిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఓటు బ్యాంకు గా చూశాయని, ఏ రోజు అభివద్ధిని పట్టించుకోలేదని అన్నారు. గిరిజన యువతకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ... మానుకోటలో పండుగ వాతావరణం నెలకొందని ప్రతి ఇంట్లో సంతోషాలు వెలివేలుస్తున్నాయని సంక్రాంతి పండగ ముందుగానే వచ్చిందా అన్నటు ఉందని అన్నారు. తాను 40 ఏళ్లగా రాజకీయాలలో ఉన్నానని గత ప్రభుత్వాలు ప్రజల గురించి పట్టించుకోలేదని అన్నారు. గతంలో ఒక సీఎం ఈ ప్రాంతానికి వచ్చి ఎస్సారెస్పీ నీళ్ల ఇచ్చి వెళ్ళాడని, ఆ నీళ్ల ఒక్కరోజు మాత్రమే వచ్చాయని ఎద్దేవా చేశారు ఇప్పుడు కేసీఆర్ పాలనలో 24 గంటలు నీళ్లు, విద్యుత్తు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా కష్ణా గోదావరి జలాలను తెలంగాణ ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. కాళేశ్వరం కట్టి ఎస్సారెస్పీ జలాలు నిలిచేలా చేశారన్నారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ... కలెక్టరేట్ భవనం ఇంద్ర భవనంలా ఉందని అన్నారు. ఈ భవనం ప్రజా సమస్యల పరిష్కారం చేయు వేదికగా ఉండాలని అందుకు తనవంతు కషి చేస్తానని అన్నారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవితా నాయక్, ఎమ్మెల్యేలునోత్ శంకర్ నాయక్ డీఎస్ రెడ్యానాయక్, హరిప్రియా నాయక్, మహబూబాబాద్ జెడ్పీ ఛైర్మన్ బిందు, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ శరత్ చంద్రపవార్, మాజీ ఎంపీ సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ నెమరుగొమ్ముల సుధాకర్ రావు బీఆర్ఎస్ నాయకులు మారినేని వెంకన్న, పరకాల శ్రీనివాస్ రెడ్డి, కేఎస్ఎన్ రెడ్డి మారినేని రఘు, నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : మంత్రి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాల్లో 2వ విడత కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేతతో కలిసి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ... జిల్లాలో క్యాంపులు, నిర్వహణకు స్థానిక సంస్థల అధికారులకు విధులు నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న కంటి వెలుగు బృందాలతో కలెక్టర్ ఇంట్రాక్ట్ కావాలని సూచించారు. ప్రతి గ్రామ సంఘాన్ని భాగస్వామ్యం చెస్తూ పూర్తిస్థాయిలో వద్దులు పాల్గోనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి వైద్య బృందానికి అవసరమైన సామాగ్రి, మందులు, కళ్ళద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల, మున్సిపల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి షెడ్యూల్ ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలకు కంటి వెలుగు ఆహ్వాన పత్రికలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు, పట్టణ ముఖ్య కూడళ్ళలో హెూర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ముందుగా ఆశా,ఎఎన్ఎంలు పర్యటించి కంటి వెలుగుపై అవగాహన కల్పించాలన్నారు. క్యాంపులను అధికారులు తనిఖీ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 25 బందాల ద్వారా కంటి వెలుగు నిర్వహిస్తున్నామని, అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉందన్నారు. 50 ట్యాబులను సాఫ్ట్ వేర్ తో సిద్ధం చేసామని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంత్రి హరీష్ రావు స్పందిస్తూ భూపాలపల్లి జిల్లాలో అమలవుతున్న కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ఫీడ్ బ్యాక్ అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి జిల్లా కు కేటాయించిన వైద్యులను వినియోగించుకుంటూ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్య శాఖ పై తరుచూ రివ్యూ నిర్వహించాలని, సంగారెడ్డి జిల్లాలో 86శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్నాయని, దీనిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి సూచించారు. భూపాలపల్లి జిల్లాలో నిర్మిస్తున్న వైద్య కళాశాల పనుల పై రీవ్యూ నిర్వహించి త్వరగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అదనపు కలెక్టర్ టీఎస్. దివాకర్, డీఎంహెచ్ఓ శ్రీరామ్ , జిల్లా పంచాయతి అధికారి , ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలి

ములుగు : జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లాకలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ కోసం నిధులను కలెక్టర్‌లకు 2 రోజుల్లో విడుదల చేస్తామని, వాటిని స్థానిక సంస్థల కు విడుదల చేసి పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వై.వి గణేష్ మాట్లాడుతూ జిల్లాలో 21 బందాల ద్వారా కంటి వెలుగు నిర్వహిస్తున్నామని, అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉందన్నారు. జిల్లాకు ఇప్పటి వరకు 12 వేల 500 రీడింగ్ గ్లాసెస్ చేరాయని అన్నారు. 21 వాహనాలు, మెడికల్ ఆఫీసర్లు, ఆప్టో మెట్రిస్‌లు, డేటా ఆపరేటర్‌లు, సూపర్వైజర్లు, 42 ఏఎన్ఎంలు, 60 ఆశ వర్కర్లులను సిద్ధం చేసామన్నారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. డీఆర్డీఓ నాగ పద్మజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీపీఓ వెంకయ్య పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలి

జనగామ కలెక్టరేట్ : జిల్లాల్లో కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయా మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు వారి పర్యటన సమయంలో కంటి వెలుగు క్యాంపులను నిత్యం తనఖీ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో 26 బందాల ద్వారా కంటి వెలుగు నిర్వహిస్తున్నామని, అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉందన్నారు. ఇప్పటివరకు 26 ఏఆర్ మిషన్లు, 39 ట్రాయల్ బాక్స్, 22,246 గ్లాసెస్ సరఫరా చేశారని అన్నారు. 52 ట్యాబ్ లను సాఫ్ట్వేర్ తో సిద్ధం చేశామని, జిల్లాలో 281 గ్రామపంచాయతీలో, అర్బన్ 30 వార్డుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. బ్యానర్ల ద్వారా ప్రచారం నిర్వహించామని అన్నారు. వైద్య వైద్యం పరీక్షల కోసం ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఎంహెచ్ఓ మహేందర్, డీఆర్డిఓ పిడి రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వసంత, కంటి వెలుగు ప్రోగ్రాం నోడల్ అధికారి కే భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ ఛైర్మన్ వెంకటరాణి సిద్ధూ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 18 నుండి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ వెంకటరాణి సిద్ధు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సైతం కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచన పత్రాన్ని ఇస్తారన్నారు. అవసరమైతే కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారన్నారు. కంటి ఆపరేషన్లు చేయాల్సి వస్తే సిఫారసు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం 100 రోజుల పాటు నిర్వహిస్తార్నారు. భూపాలపల్లి పట్టణంలో 30 వార్డులకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తారన్నారు. ఈనెల 18 నుండి పట్టణంలో జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం భూపాలపల్లి వైద్యాధికారి నాగశ్రీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య కంటి వెలుగుపై అవగాహన కల్పించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, కమిషనర్ పూజారి అవినాష్, మునిసిపల్ ఇంజనీర్ ఎస్ రోజారాణి, మునిసిపల్ ఆర్ఐ వేల్పుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహన సదస్సు



మంగపేట : కంటి వెలుగు కార్యక్రమంపై బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వైద్యులు కారం నిఖిల్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ సర్పచ్ వత్సవాయి శ్రీధర్ వర్మ, రాజమళ్ళ సుకుమార్, లక్కీ వెంకన్న, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎం సోమలక్ష్మి, డీఇఓ హరీష్, ఆప్టిమెట్రిస్ట్ సుప్రజ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ స్థాయి సన్నాహక సమావేశం



మహాదేవపూర్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో కంటి వెలుగు సన్నాహక సమావేశం జరిగింది. కంటి వెలుగుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సర్పంచ్ అన్నారు. కంటి వెలుగు శిబిరాలు ఈ నెల 18 న ప్రారంభమై,38 రోజుల పాటు కొనసాగుతాయని అన్నారు. వార్డుల వారీగా రోజుకు 200 మందికి చొప్పున పరీక్షలు చేయాలని ఎంపీపీ బి రాణిబాయి అన్నారు. టోకెన్ సిస్టమ్‌లో వార్డుల వారీగా పనిచేస్తేనే లక్ష్యం చేరుకుంటామని జడ్పీటీసీ గుడాల అరుణ అన్నారు. కంటి వెలుగు ద్వారా పరీక్షలు చేసి అవసరమైన మందులు, కండ్లద్దాలు అందజేస్తారని ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి అన్నారు. పీఏసీఎస్ ఛైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ చల్ల రమాదేవి, గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు మెరుగు స్వప్న, ఉస్మాన్ ఖాన్,హెల్త్ అసిస్టెంట్ రాజా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబటిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి విలాస్ రావు ఆధ్వర్యంలోగురువారం కంటి వెలుగు సంబందిత శాఖల సింబ్బందితో సమావేశం నిర్వహించారు. డాక్టర్ జగదీష్, సూపర్‌వైసర్ మాషుక్ అలీ , నిర్మల హెల్త్ సింబంది, అంగనవాడి టీచర్లు ప్రముఖులు పాల్గొన్నారు.



విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు

- జెడ్పీ వైస్ ఛైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని ములుగు జెడ్పీ వైస్ ఛైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించారు. ములుగు జిల్లా వ్యవసాయ శాఖ, పశు వైద్య శాఖ, పట్టు పరిశ్రమలు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఇజిఎస్, మత్స్య శాఖ, జిల్లా పంచాయితి , ఇంజనీరింగ్ , విద్యుత్ శాఖ తదితర అంశాలపై చర్చించారు. ములుగు జిల్లాలో కొంత మంది ఉపాధ్యాయుల వల్ల విద్యా వ్యవస్థకు చెడ్డపేరొస్తోందని అన్నారు. ఉన్నతాధి కారులకు ఫిర్యాదులు చేసినప్పటికి చర్యలు తీసుకోవట్లేదన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదన్నారు. ఇప్పటికైన విద్యాశాఖ పద్ధతి మార్చుకోవాలని డీఈఓ ఫణినికి సూచించారు. జిల్లాలో కంటివెలుగు నిర్వహణ ఏర్పాట్ల గురించి డీఎంహెచ్ఓ అప్పయ్యను అడిగి తెలుసుకున్నారు. హెల్త్ ప్రొఫైల్, డయాలసిస్ సెంటర్లు, ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సల గురించి చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు,పైలెట్ ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహిస్తున్న అల్లెం అప్పయ్య ను ప్రశంసించారు. పాడి పశువుల పెంపకానికి సబ్సిడీ గడ్డికోత మిషన్లపై అవాహన కల్పించాలన్నారు. రానున్న రోజులలో ప్రభుత్వం చేపట్టబోయే గొర్రెల పంపిణీ, పశువుల ఇన్స్ రెన్స్ , వ్యాక్సినేషన్ తదితర విషయాలపై చర్చించారు. అనంతరం డీపీఓ వెంకయ్య నివేదిక వెల్లడించారు. జిల్లాలో అన్ని గ్రామ పంచాయితిలకు అందించే 15 వ ఆర్థిక సంఘం నిధులు సజావుగా అందుతున్నాయని అన్నారు. జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి, గోవిందరావుపేట, కన్నాయిగూడెం జడ్పీటిసిలు హరిబాబు, కరమ్ చంద్ గాంధీ , డీఆర్డిఓ నాగపద్మజ, ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్, డీవైఎస్ఓ పివిఆర్ చారి, వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, ఇరిగేషన్ డిఇ రవిందర్, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వర్ రావు, భూగర్భ జలాలు శ్రీకాంత్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం వెంకటేశ్వర్లు, జిల్లా వెల్ఫేర్ అధికారి ప్రేమలత, డీపీఓ వెంకయ్య, సీపీఓ ప్రకాష్, డీసీఎస్ఓ అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడల్ని ప్రోత్సహించడం ప్రభుత్వాల బాధ్యత

- వృకాస కేంద్ర కమిటీ సభ్యులు బి ప్రసాద్



నవతెలంగాణ-లింగాలఘనపురం

గ్రామీణస్థాయి క్రీడలను ప్రోత్సహించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని, ప్రజల మధ్య ముఖ్యంగా యువత మధ్య ఐక్యతను పెంపొందించే క్రీడలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని వ్యకాస కేంద్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ అన్నారు. గురువారం మండలం లోని నెల్లుట్ల పోరాట కేంద్రంలో జనగామ జిల్లాస్థాయి సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించడం మూలంగా సాంప్రదాయ క్రీడలకు ప్రజలు దూరమయ్యారన్నారు. దానివల్ల ప్రజల మానసిక ఉల్లాసానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా, వయసుతో సంబంధం లేకుండా నిర్వహించే క్రీడలు ప్రజల మధ్యన స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలో యువజన సంఘాలు, కొంతమంది వ్యక్తుల ప్రోత్సాహంతో క్రీడలు కనుమరుగు కాకుండా చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రయత్నాలను భవిష్యత్తులో కూడా కొనసాగించడం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేదల మౌలిక సమస్యలైన కూడు, గూడు, గుడ్డ, ఉపాధి, విద్య వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వాల విధానాలు విమర్శనాత్మకమైనవేనన్నారు. సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మహిళల కబడ్డీ, పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి ఎదునూరి వెంకటరాజం, అధ్యక్షుడు సింగారపు రమేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోటి దేవదానం, బొట్ల శేఖర్, ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, నాయకులు గోసంగి శంకరయ్య, చిరంజీవి, ప్రనయ్, సురేష్, రమేష్, రాజేశ్వరి, రేణుక, భాగ్య, సుజాత, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రిక్షా కార్మికుల ఇండ్ల నిర్మాణానికి రూ.3లక్షల లోన్ ఇవ్వాలి

- 17న కలెక్టరేట్ ఎదుట ధర్నా : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-జనగామ

రిక్షా కార్మికులకు ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.3లక్షలు మంజూరు చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శి జోకు ప్రకాష్ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం రిక్షా కార్మికుల సమావేశం నిర్వహించారు. మోకు కనకా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడారు. రిక్షా కార్మికుల ఇళ్ళ స్థలాల సమస్య పరిష్కారం కోసం ఈ నెల 17న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జనగామ పట్టణంలోని బాణాపురం రైల్వే ట్రాక్ పక్కన మూడు ఎకరాల స్థలాన్ని రిక్షా కార్మికులకు 20 సంవత్సరాల కిందట రిక్షా కార్మికులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని తెలిపారు. కానీ స్థలాలను చూపియకుండా మౌలిక వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ఇప్పుడైనా స్థలాలు చూపించి మూడు లక్షలు లోన్ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలం ఆక్రమణకు గురవుతున్న రిక్షా కార్మికుల స్థలాన్ని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. రాజకీయ నాయకులు స్వచ్ఛంద సంస్థలు అందరూ రిక్షా కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వారికి గాని వారి వారసులో గాని పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరికి స్థలం చూపించి లోన్లు ఇచ్చేవరకు వారికి తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జిల్లా కలెక్టర్ స్పందించి రిక్షా కార్మికులకు న్యాయం చేయాలని, లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, రిక్షా కార్మికుల నాయకులు ఎండీ మునీర్, ఆశయ, వేణు, యాదగిరి. మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ పదవి ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలి : ప్రజాసంఘాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచి దక్షిణ కాశీగా పిలవబడుతున్న కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవిని ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్ కోరారు. గురువారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కాళేశ్వరం చైర్మన్ పదవి ఎస్సి,ఎస్టీలకు ఇచ్చి అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం దళిత గిరిజనులపై ఉన్న చిత్తశుద్దిని ప్రదర్శించుకోవాలన్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో బహుజన వాదం పేరుతో మహిళా చైతన్య సదస్సులతో కార్యక్రమాలను నిర్వహిస్తున్న నాయకులు కాళేశ్వరం దేవస్థానం కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ లేదా ఎస్టీ మహిళలకు కేటాయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. మంథని నియోజకవర్గంలోని మహిళా చైతన్య స్ఫూర్తిని నింపేలా ఈ పదవిని మహిళకు కేటాయించాలని అన్నారు. ఇదే డిమాండ్ తో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ నాయకులు పీక కిరణ్, అక్కల బాపు, కొయ్యల సత్యం, అంబాల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనలో జిల్లా ప్రభంజనం..

- జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కు 4 ప్రాజెక్టులు ఎంపిక

నవతెలంగాణ-భూపాలపల్లి

నిర్మల్ జిల్లాలో ఈనెల 8,9,10,11 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి 50వ వైజ్ఞానిక పర్యావరణ ప్రదర్శన, ఇన్స్పైర్ మానక్ -2023 ప్రదర్శనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభంజనం సృష్టించింది. 3 ఇన్స్పైర్ ప్రదర్శనలను, 14 సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలను, ఒక టీచర్ ఎగ్జిబిట్ ప్రదర్శించారు. ఇందులో 4 ప్రదర్శనలు జాతీయస్థాయికి ఎంపికయ్యాయి. జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలకు చెందిన ఏ సోనీ కృష్ణ, వశిష్ఠ గివ్ ప్లాస్టిక్ -టేక్ పెట్రోల్ అనే ప్రాజెక్టు, జిల్లా కేంద్రంలోని మైనార్టీ పాఠశాల చెందిన బి శివ యాదవ్, ఎండి రిజ్వానా కోడింగ్ -డీకోడింగ్ అనే ప్రాజెక్టు, కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి కే యశ్వంత్ లై- ఫై టెక్నాలజీ అనే ప్రాజెకు, మహ ముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ పాఠశాల చెందిన ఈ శశిధర్ రూపొందించిన మల్టీపర్పస్ అగ్రికల్చర్ టూల్ అనే ఎగ్జిబిట్ జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యాయి. ప్రతిభ చాటిన విద్యార్థులను రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రశంస పత్రాలు మెమెంటోతో సత్కరించారు. జాతీయ స్థాయికి ఎన్నికైన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, గైడ్ టీచర్లు, విద్యార్థులకు డీఈఓ ముద్దమల్ల రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బి స్వామి అభినందించారు.

మాంటిస్సోరి విద్యార్థులకు అభినందన

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో జిల్లా కేంద్రానికి చెందిన మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఈనెల 28న కేరళ రాష్ట్రంలోని తిరువూచి లో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొననున్నారు. సదరు విద్యార్థులు సోను



కృష్ణ, వశిష్ఠతోపాటు గైడ్ టీచర్స్ శివకుమార్‌ను మాంటిస్సోరి పాఠశాల చైర్మన్ జోష్ నెడుతుడున్, అధ్యక్షుడు గండ్ర సుధాకర్ రెడ్డి, కరస్పాండెంట్ సీన్ జోష్, డైరెక్టర్లు హరీష్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బిన్ను, అనిల్, జేమ్స్ అభినందించారు.

మండల ఆదర్శ విద్యార్థి ఎంపిక



కాటారం : 50వ రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన(ఆర్‌బివిపి)లో మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థి కీర్తి యశ్వంత్ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో ప్రథమ బహుమతి సాధించాడు. గురువారం రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి... యశ్వంత్‌ను అభినందించి అవార్డు అందజేశారు. ఈనెల 27 నుంచి కేరళలో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో యశ్వంత్ పాల్గొనున్నారు. యశ్వంత్, గైడ్ టీచర్ బీఏ రావును డీఈఓ రాజేందర్, డిఎస్‌ఓ స్వామి, ఆదర్శ స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు , కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కక్షిత అభినందించారు.

జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు అబ్బాపూర్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-ములుగు

నిర్మల్ జిల్లాలో నిర్వహించిన 50వ రాష్ట్ర స్థాయి గణిత వైజ్ఞానిక-పర్యావరణ, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రదర్శన - 2023 లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అబ్బాపూర్ విద్యార్థి ఓరుగంటి సాయి ప్రసాద్ ఎంపికయ్యారు. గైడ్ టీచర్ కందాల రామయ్య సారథ్యం లో రూపొందించిన స్టడియ ట్యూబ్ ఎగ్జిబిట జనవరి నెలాఖరులో కేరళ తిరుచ్చి లో జరిగే దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. డీఈఓ జి పాణిని, సైన్స్ అధికారి జయదేవ్, మండల విద్యాధికారి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ఎస్డి కాలా, సర్పంచ్ గండి కల్పనాకుమార్, ఉపాధ్యాయులు హనుమాన్, పాపిరెడ్డి, సురేందర్, సుధాకర్,



ప్రభావతి, రవీందర్, శ్రీధర, శ్రీదేవి, రమేష్, జ్యోతి విద్యార్థులు, గ్రామస్తులు కలిసి సాయిప్రసాద్‌ను అభినందించారు. కాగా మంత్రి ఇంద్ర కరణ్, జిల్లా కలెక్టర్ జిల్లా విద్యా శాఖాధికారి అవార్డు అందజేశారు.



విద్యార్థులకు 'బాలయేసు' అభినందనలు



నవతెలంగాణ-దేవరుప్పుల

నిర్మల్ జిల్లా కొండాపూర్ గ్రామంలోని సెంట్ మేరీ స్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొని జాతీయ స్థాయికి ఎన్నికైన విద్యార్థి కె. జాన్సీబాయ్ ని పాఠశాల యాజమాన్యం గురువారం అభినందించింది. అనంతరం ఆమెకు సహకరించిన విద్యార్థులు ఆఖిల్, శతితో పాటు సైన్స్ టీచర్లు సకినాలు మదన్మోహన్, విజయలక్ష్మి, అదే ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థి పి శివగణేష్‌ను బ్రదర్ జేసురాజు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రమాదేవి, భాస్కర్,జిమ్మి,మహేష్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



నారాయణ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-గణపురం

ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఫెయిర్ కాంపిటీషన్‌కు శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ స్రవంతి, కరస్పాండెంట్ భానుచందర్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు ఎం.చైత్ర వి.రుచిత. ఎంపికయ్యారన్నారు. సదరు విద్యార్థులను గైడ్ ఉపాధ్యాయులు స్వామి, రాజ్‌కుమార్, ఎజాజ్, నర్సయ్య. డైరెక్టర్ రవి అభినందించారు.



ముందస్తు 'సంక్రాంతి' సంబురాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ కలెక్టరేట్ లో గురువారం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు మహిళా, స్త్రీ-శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలో నిర్వహించారు. ఉపాధ్యాయులు, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు కలెక్టర్ ఆవరణ అంతా రంగురంగుల రంగవల్లులతో అలంకరించారు. అనంతరం టీఎన్జీవోస్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యోగులకు ఎలాంటి సమస్యలున్న తమను నేరుగా సంప్రదించవచ్చని చెప్పారు. జిల్లా అభివద్ధిలో ప్రతి ఒక్కరూ నిబద్ధత కషి చేయాలని కోరారు. అదన కలెక్టర్ ప్రపుల్ దేశాయి, డీఈవో రాము, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మహేందర్, సంక్షేమ శాఖ అధికారి జయంతి, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, ఉద్యానవనశాఖ అధికారి లత, జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ సుధాకర్ రాజు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి రవీందర్, డిఆర్డిఏ పిడి రాంరెడ్డి పాల్గొన్నారు.



మహిళలకు సకల సౌకర్యాలు కల్పించాలి..

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్రజ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళలకు సకల సౌకర్యాలు కల్పించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు వరంగల్ రూరల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే మెగా ముగ్గుల పోటీల ఏర్పాట్లను గురువారం ఆమె పరిశీలించి మాట్లాడారు. జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నియోజక వర్గస్థాయి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో 5రకాల ముగ్గులు వేయాలని, ఒక్కో విభాగానికి సంబంధించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మొత్తం 15 అందజేస్తా మన్నారు. నియోజకవర్గ పరిధి 12 మండలాల మహిళలు పాల్గొంటారని, ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. ఉత్సహవం తులైన మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకట రాణి,ఎంపీపీ మండల లావణ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్ ఎడ్ల మౌనిక, యూత్ టౌన్ అధ్యక్షుడు బుర్ర రాజు, ప్రధాన కార్యదర్శి మహేందర్, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్, రాకేష్, శ్రీరాం,భూపాలపల్లి పట్టణ సోషల్ మీడియా ఇంచార్జి పూసల యుగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



గుర్తింపు కార్డుల కోసం తాడి టాపింగ్ టెస్ట్

నవతెలంగాణ-ములుగు

మండలంలోని అబ్బాపూర్‌లో గీత పారిశ్రామిక సహకార సంఘంలో కొత్తగా తాటి చెట్లు ఎక్కుతున్న దాదాపు 30మంది గీత కార్మికులకు గురువారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిఐ సుదీర్ కుమార్ తాడి టాకింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వద్ధాప్య పెన్షన్, ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గాయపడినా, మతిచెందినా సభ్యత్వాలు ఉంటేనే సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ గీత వృత్తి ప్రమాదకరమైనదని, వృత్తిరీత్యా జాగ్ర త్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు అనకొండ శంకరయ్య గౌడ్, ఆరెల్లి రవి గౌడ్, ములుగురి మొగిలి గౌడ్, ఆరెల్లి సదానందం గౌడ్, కైరి మొగిలి గౌడ్, కక్కర్ల సమ్మల్లు గౌడ్, కక్కెర్ల రమేష్, మోటు పోతుల శివ శంకర్ గౌడ్, 30 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

'వ్యాధి నిర్ధారణ చేపట్టాలి'

నవతెలంగాణ- ములుగు



వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేపట్టాలని స్టేట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సత్యేంద్రనాథ్ తెలిపారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా పీహెచ్‌సీ వైద్యాధికారులందరికీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. అసంక్రమిత వ్యాధుల నివారణ, చికిత్సకు సంబంధించిన విషయాలు వివరించారు. రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ తదితర వ్యాధుల పరీక్షలు నిర్వహించి బాధితులకు చికిత్స సదుపాయం కల్పించాలని అన్నారు. డీఎంహెచ్‌ఓ అప్పయ్య మాట్లాడుతూ... సంబంధిత మందుల నిల్వలు ఉండేటట్లు చూసుకోవాలని, బాధితులకు క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, హెచ్ఇ సంపత్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ : ఎంపీపీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం అని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పస్రా గ్రామానికి చెందిన మోపిదేవి జయమ్మకు మంజూరైన రూ.60 వేల ఎల్ఓసి చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబుతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమాం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ చారి అధ్యక్షతన అందజేశామన్నారు. మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, సోషల్ మీడియా మండల కన్వీనర్ పథ్వీరాజ్ ఉట్ల, ఎండి బాబర్, సీనియర్ నాయకులు సంసోద్ రాజన్ననాయక్, కీర్తి రవి,వెంకట రమణయ్య, వెంకన్న, ఫక్రుద్దీన్, భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు : జెడ్పీటీసీ

నవతెలంగాణ-దేవరుప్పుల



మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని జెడ్పీటీసీ పల్లా భార్గవి అన్నారు. మండలంలోని నీర్మాల గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఎర్రబెల్లి దయన్న యువసైన్యం ఆధ్వర్యంలో నీర్మాల కోటగడ్డ క్రీడా ప్రాంగణంలో రెండు రోజులు నిర్వహించే వాలీబాల్ క్రీడోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఆటల్లో గెలుపు, ఓటములు సహజమని ఆమె అన్నారు. అనంతరం విజేతలకు బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు పళ్ళ సుందర్ రాం రెడ్డి నగదు బహుమతితోపాటు ట్రోపీలు, షీల్డ్లు నేడు అందించను న్నట్టు తెలిపారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మర్యాల యాదిరెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేష్,పిఏసిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, మండల రైతు కో-ఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,ఎఎంసి డైరెక్టర్లు కూతాటి నరసింహ, మైదం జోగేష్, సర్పంచ్‌లు గోపాల్ దాస్ మల్లేష్, రెడ్డిరాజుల రమేష్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెర్ల నవీన్, మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో క్రీడాప్రాంగ ణాలు, పల్లె ప్రకతి వనాపలు ఉండేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 241 గ్రామపంచాయతీల్లో 45 గ్రామా లలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు సమస్యలు ఉన్నా యని, పరిష్కరించి వాటి ఏర్పాటుకు కషి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం నిర్మాణానికి అనువైన స్థలాలను నెలాఖరులకు ఎంపిక చేయాలని ఆదేశించారు. పెండింగ్ క్రీడా ప్రాంగణాల నిర్మాణ పనులు పూర్తిచేయాలన్నారు. అన్ని మండలాల్లో రేపు సాయంత్రం వరకు తాసిల్దారులు మండల పంచాయతీ అధికారులు ఏపీవోలు ఎంపీడీవోలు ఎంపిక చేసిన స్థలాల వివరాలు సమర్పించాలని సూచించారు. ఎంపిక చేసిన స్థలాలను ఉపాధి హామీ కార్మికులను వినియోగిస్తూ గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని, 31 జనవరి 2023 చివరి నాటికి 300 పైగా గ్రామీణ క్రీడా ప్రాంగణాలు గ్రౌండింగ్ పూర్తి కావాలని ఆదేశించారు. నిధుల సమస్యలు ఉన్న గ్రామపంచాయతీలలో మెటీరియల్ కాంపోనెంట్ కొనుగోలుకు కలెక్టరేట్ నుండి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఉపాధి హామీ నిధులు వచ్చిన తర్వాత రీయంబర్స్ చేయాల్సి ఉంటుందన్నారు. అవసరమైన గ్రామపంచాయతీలో నుంచి తీర్మానం, ప్రతిపాదనలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దివాకర్, డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం, జెడ్పీటీసీఈఓ రఘువరన్, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల నీరు అందిస్తాం : పుట్ట మధు

నవతెలంగాణ -మహాముత్తారం



బీడువారిని భూములకు దేవాదుల సాగునీరు ఇచ్చి గ్రామాలను సస్యశ్యామలం చేస్తామని పెద్దపలి జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మహాముత్తారం మండలంలోని పోచంపల్లి వద్ద దేవాదుల పైప్‌లైన్ పరిశీలించారు. కాలువ మరమ్మతులు చేపించి త్వరలోనే పెగడపల్లి, బోర్ల గూడెం గ్రామాల చెరువులకు సాగునీరందిస్తామని హామీనిచ్చారు.

కేటీపీపిలో మాక్ డ్రిల్

నవతెలంగాణ-గణపురం



మండలంలోని కేటీపీపీ(కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం)లో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆక్టోపస్ బందం 51 మంది పాల్గొనగా డీఎస్పీ అరుణ్‌రాజ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ ఏర్పాటు చేశారు. కేటీపీపి కి తీవ్రవాదులు చొరబడితే ఏవిధంగా వారి నుండి రక్షించుకోవాలో అవగాహన కల్పించారు. కేటీపీపిలో రక్షణ చర్యలపై వివరించి అవగాహన కల్పించారు.

బాల కార్మికులను పనుల్లో పెట్టుకోవద్దు : హరికృష్ణ

నవతెలంగాణ-వెంకటాపురం




బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని, బడి మానిన పిల్లలను బడిలో చేరేలా ప్రతి ఒక్కరు కషి చేయాలని బాలల సంరక్షణా అధికారి హరికష్ణ తెలిపారు. గురువారం మండల పరిధి పాత్రాపురం, అలుబాక రైతు వేదికల వద్ద అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఆపరేషన్ స్మైల్-9లో భాగంగా మండలంలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు. మండల వ్యాప్తంగా బాల కార్మికులను గుర్తించి వారిని తిరిగి బడికి పంపిస్తున్నామన్నారు. మండలంలో ఎక్కువగా పిల్లలు మిరప తోటల పనుల్లో ఉన్నటు గుర్తించామన్నారు. సదరు రైతులకు బాల కార్మిక నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ టీం సభ్యుడు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీకి బ్రహ్మరథం పడుతున్నారు : బుచ్చయ్య

- ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీగా శశికళ నియామకం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్





సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టీయూసీ)కి భూపాలపల్లి ఏరియాలో కార్మికులు బ్రహ్మరథం పడుతున్నారని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య అన్నారు. గురు వారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో హాస్పిటల్ పిట్ సెక్రటరీగా కల్లేపల్లి శశికళ, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా మహబూబిలను నియమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శశికళ, మహబూబిలు కృషి చేస్తున్నారని, వారిని గుర్తించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. కార్మికులకు ఐఎన్‌టియుసి మాత్రమే ఏకైక పరిష్కారంగా, దిక్సూచిగా నిలుస్తోందన్నారు. రానున్న ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో సంఘాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వరాష్ట్రంలో సింగరేణి సంస్థ, ఉద్యోగుల భవితవ్యం మారుతుందని ఆశిస్తే సంస్థను ప్రైవేటీకరించే దిశగా పయనిస్తుండడం దారుణమన్నారు. ప్రాణ త్యాగాలు చేసైనా సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటామన్నారు. అనంతరంశశికళ, మెహబూబి మాట్లాడుతూ... తమ ఎన్నికకు సహకరించిన నాయకులు, ఉద్యోగులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకురాలు మద్దినేని శేషారత్నం, బ్రాంచ్ నాయకులు మంగళంపల్లి బాలరాజు, పొనుగంటి కష్ణ, సమ్మయ్య, రాజయ్య అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వేదామృతం.. బాగుంది

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలో పర్యటనలో భాగంగా గురువారం సింగారం గ్రామంలో వేదామతంను మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సేవించారు. సహజ వనరుల ద్వారా వచ్చిన వేదామృతం చాలా బాగుందని కొనియాడారు.

ఆర్టీసీవ బస్సును ఢీకొట్టిన లారీ

మహిళా ప్రయాణికురాలు మతి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట కొత్త పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలో మహిళా ప్రయాణికురాలు కల్వాకుల తేసజ్విని(27) మతి చెందగా బస్సు డ్రైవర్ శీలం రమేష్, ఎండి.రబ్బానీలకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బ్రాహ్మణపల్లి సమీపంలోని చీపురుదుబ్బ గ్రామం మూల మలుపు వద్ద విశాఖపట్నం నుంచి హన్మకొండ వెళ్తున్న ఆర్టీసీ బస్సును రాజుపేట నుండి జానంపేట వైపు వెళున్న లారీ ఢీ కొట్టడంతో బస్ ముందు సీట్లో ప్రయానిస్తున్న వాజేడు మండలం పూసురుకు చెందిన కల్వాకుల తేజస్విని అక్కడికక్కడే మతిచెందారు. బస్ డ్రైవర్లు శీలం రమేష్, ఎండి.రబ్బానీలకు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

బైక్ అదుపుతప్పి..

వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి జాతీయ రహదారిపై గురువారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి నరసింహారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మోరంచపల్లి గ్రామానికి చెందిన బక్క నరసింహారెడ్డి బైక్‌పై ఇంటికి వస్తుండగా కర్కపల్లి ప్రధాన రహదారిపై బైక్ అదుపుతప్పి కింద పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఆయనను ఆస్పత్రికి తరలించారు.

వరికుప్ప దగ్ధం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన నేరెళ్ల ఐలయ్యకు చెందిన వరికుప్ప గురువారం సాయంత్రం దగ్ధమైంది. తెలిసిన వివరాల ప్రకారం... ధర్మ రావు పేట చెరువు కింద నేరెళ్ల ఐలయ్య కు చెందిన అర ఏకూరం పొలం కోసి కుప్ప చేసుకున్నాడు. వరికుప్పను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైందని, దాదాపు రూ.50 వేలు నష్టపోయినట్లు బాధితులు బోరమని తెలిపారు.

30 లీటర్ల గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అక్రమంగా తరలిస్తున్న 30 లీటర్ల గుడుంబాను(450 ప్యాకెట్లు) గురువారం ఉదయం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. చిట్యాల మండలం ఒంటిపతండాకు చెందిన భూక్య వీరన్న మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్నాడు. పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకుని విచారించారు. అతని వద్ద ఉన్న సంచిలో 450 గుడుంబా ప్యాకెటు లభ్యం కాగా స్వాధీనం చేసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

నూతన తాసిల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీక రించిన శంకర్‌ను గురువారం శ్రీ షిరిడీ సాయి బాబా దేవాలయ ఛైర్మన్ మెరుగు లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, యువజన నాయకులు చింతకుంట్ల సతీష్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. అనంతరం శంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

నూతన తాసిల్దార్‌గా భాను ప్రసాద్

నవతెలంగాణ-తరిగొప్పుల



తరిగొప్పుల మండల నూతన తహసీల్దార్‌గా భాషెట్టి భాను ప్రసాద్ గురువారం విధుల్లో చేరారు. గతంలో తరగొప్పుల మండలంలో విధులు నిర్వహించిన తహసిల్దార్ రామారావు బదిలీపై జఫర్గడ్ మండలానికి వెళ్లాడు. దీంతో పాలకుర్తి మండలంలో పనిచేస్తున్న భాను ప్రసాద్ బదిలీపై తరిగొప్పుల మండలానికి తహసీల్దార్‌గా వచ్చారు.

సామాజిక సేవలను గుర్తించి సన్మానం

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



సామాజిక సేవలకు గుర్తింపుగా చిల్పూర్ మండలం ఫతే పూర్ గ్రామానికి చెందిన బాపు నాయక్‌ను సర్పంచ్ రూప్లా నాయక్, యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూప్లా మాట్లాడుతూ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి నుంచి అనేక మంది ప్రజలకు అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత, నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. విరివిగా ప్రచారం చేసి, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సాగిన క్రమంలో మండల ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షపతి నాయక్, వార్డుసభ్యులు బాలు నాయక్, సీపీ రవి నాయక్, గ్రామస్థులు కష్ణమూర్తి, బాలాజీ నాయక్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి

- తహసిల్దార్ అల్లం రాజకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. గురువారం మండలంలోని రాంపూర్ శివారులో 4వ రోజు గాంధీనగర్ గ్రామంలో సర్పంచ్ భూక్య సూక్య నాయక్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. రాంపూర్ ఏరియా గాంధీనగర్ గ్రామ పరిధి ప్రభుత్వ భూమి (పిఓటీ) 75, డీఎస్ పెండింగ్ 02, లాండ్ నేచర్ 04, సాదా బైనమా 02, సశేషన్ 02 ఉన్నట్టు గుర్తించడం జరిగిందన్నారు. నేడు రాంపూర్ ఏరియాకు సంబంధించి వస్రా పంచాయతీ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


నవతెలంగాణ- కాటారం



మండలం లోని పరికిపల్లి గ్రామానికి చెందిన అనసూయ, చింతకాని గ్రామానికి చెందిన బోల్లేడ్ల సుభద్ర, దేవరాంపల్లి గ్రామానికి చెందిన చల్ల మల్లయ్యకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాటారం మండల అధ్యక్షుడు వేమునురి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతాకని సమ్మయ్య గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షులు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, సర్పంచ్ అంగజాల అశోక్, కొట్టే శ్రీహరి, కడారి విక్రమ్, కిరణ్, రాజబాబు, భానుచందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





సృజనాత్మకతను వెలికి తీసేందుకు బడిలో బాలల రంగస్థలం



నవతెలంగాణ-మట్టెవాడ

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బడిలో బాలల రంగస్థలం అనే ఉత్సవాలను గురువారం కరీమాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాల పిల్లలు ఉత్సాహంగా పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న కళలను బయటికి తీసుకువచ్చేందుకు బడిలో బాలల రంగస్థలం అనే మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇది పిల్లల మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రజానాట్య మండలి కార్యదర్శి మాలోత్ సాగర్ మాట్లాడుతూ పాత కాలంలో ఉన్న కలలు నేడు అంతరించిపోతున్నాయని అటువంటి కలలను ప్రజానాట్యమండలి మళ్లీ ప్రజల ముందుకు తీసుకు వస్తున్నదని అందులో భాగంగా చిన్న పిల్లల్లో దాగి ఉన్న కలలను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆటలు, పాటలు, నాటికలు, వైవిధ్యమైన రంగాలలో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దాసరపు అనిల్,కార్యదర్శి వల దాసుదుర్గయ్య, జీవన్, ప్రవీణ్, జానీ, లావణ్య, రాజేష్, కన్నాలు పాల్గొన్నారు.

వరంగల్ మార్కెట్‌కు సంక్రాంతి సెలవులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు సంక్రాంతి పండగ పురస్కరించుకొని రేపటి నుండి వరుసగా మూడు రోజులపాటు సెలవులు ఇస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న (శనివారం) భోగి, వారాంతపు యార్డు బంద్, 15న (ఆదివారం) మకర సంక్రాంతి, వారాంతపు సెలవు, 16న (సోమవారం) కనుమ సందర్భంగా వరుసగా మూడు రోజులపాటు మార్కెట్ యార్డు బందు ఉంటుందన్నారు. కాబట్టి రైతు సోదరులు గమనించి సెలవు దినాలలో తమ పంట సరుకులను మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి ఇబ్బందులు పడవద్దని కోరారు. ఈనెల 17 (మంగళవారం) నుండి మార్కెట్ లో క్రయక్రయాలు తిరిగి పునః ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

15న మండల స్థాయి క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి మండల స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం స్పోర్ట్స్ సెక్రటరీ కూనమల్ల వినయ్, నాలికే తరుణ్ గురువారం తెలిపారు. ఈ క్రీడలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు షీల్డ్ అందజేయబడునని తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 10వేలు, ద్వితీయ బహుమతి రూ.6వేలతో పాటు షీల్డ్ అందజేయబడుతుం దని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 7386462521, 7036851387 లలో సంప్రదించాలని వారు తెలిపారు.

ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మట్టెవాడ

లేబర్ హాలిడేస్ కు సంబంధించిన లేబర్ హాలిడేస్ ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరనను గురువారం ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరీమాబాద్ ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరానికి సంబంధించి లేబర్‌హాలిడేస్ తొమ్మిదిగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఈ సెలవులను కార్మికులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ప్రతి కార్మికులు పోరాడాలని యాజమాన్యాలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేసిన కార్మిక చట్టాలను వ్యతిరేకించి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మన హక్కులు అయినా కనీస వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను సాధించుకోవాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి రమణ, బి రవి, మోహన్, రియాజ్, సదానందం, రంజాన్, మహేష్, రాజ్ కుమార్, మహబూ, సలీం రాములు,ఎం.కిరణ్, రవికుమార్, మురళి, నాగేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడిగా రఫిక్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని మండల ముస్లిం మైనార్టీ సంఘాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి , గౌరవ అధ్యక్షుడు షేక్ అల్లావల్లి, వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మైనార్టీ మండల అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీక్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఖాదర్, కోశాధికారిగా నయీం పాషా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, యాకూబ్, రషీద్, షారుద్దీన్, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండ జాతరలో 25 వేల మొక్కల పంపిణీ సిద్ధం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ జాతరలో ఈనెల 14,15 తేదీల్లో 25 వేల మొక్కలను సందర్శకులకు అందించనున్నట్లు వక్ష ప్రసాద దాత బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. కొత్తకొండలో ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జాతరకు వచ్చే సందర్శకుల కోసం జామ మామిడి మొక్కలను అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత జాతరలో మామిడి జామ మొక్కల తో పాటు ప్లాస్టిక్ రహిత సంచిని కూడా అందించేందుకు సిద్ధంచేశామని 14న భోగి రోజున హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేత పంపిణీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. సందర్శకులు వీరభద్ర స్వామి దర్శనంతో పాటు మొక్కలను తీసుకొని నాటి పర్యావరణం కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్, గూడెల్లి సదానందం, గోదల సంపత్, ఊస కోయిల కిషన్, జీరా సతీష్, తాళ్లపల్లి రమేష్, అంబిరు కవిత, బైరి మాధవి, మెట్టు అశోక్, శివ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి దేవు సాంబయ్య తల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని గురువారం బిజెపి సీనియర్ నాయకులు, బార్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు లెక్కల జలంధర్ రెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు మొగిలి, రామకష్ణ, రాకేష్ రెడ్డి, సుమన్ పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-వేలేరు

టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 5వ మహాసభ సందర్భంగా జెడ్పిహెచెస్, కెజిబివి వేలేరులో టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు గడ్డి శ్రీనివాస్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు అందరు రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ వేలేరు ప్రధానోపాధ్యాయులు, నాగకుమారి, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, ఉపాధ్యాయులు కుమారస్వామి, శ్యామ్ సుందర్, తబిత, ఉమా రాణి, మాదవి, వసంతరాణి, సుజాత, మాదవి, స్వరూప, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలను తక్షణమే రద్దు చేయాలి



సీపీఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హన్మకొండ

ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులపైమోపిన ఏసిడి చార్జీలను తక్షణమే రద్దు చేయాలని ఏసీడీ చార్జీలు చెల్లిస్తేనే విద్యుత్ బిల్లులు తీసుకుంటామని నిబంధనను తక్షణమే ఉపసంహ రించుకోవాలని సీపీఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. గురువారం ఎన్పీడీసీఎల్ ఎస్సీ కార్యాలయం ముందు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు రాష్ట్ర ఎన్పిడిసిఎల్ షాక్ ఇచ్చింది. జనవరి 2023 నెలలో వినియోగదారులకు జారీ చేసిన కరంటు బిల్లులో వాడుకుంటున్న విద్యుత్‌ధర కంటే ఎసిడి ఛార్జీలపేరుతో అదనంగా మోపారు. ఇది ఎందుకు వేసారో తెలువక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతఏడాది అదనపులోడు వాడుతున్నారని డెవలప్మెంట్ చార్జీలు వసూలు చేసారు. తక్కువ లోడుతో మీటర్ల అనుమతి పొంది అధికంగా-కరంటు వాడు తున్నందున వసూలుచేస్తున్నామని అధికారులు తెలుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలో ఇల్లుఅ ద్దెకు ఇస్తేకిరాయి ఏసిడి చార్జీలు ఇంటి కిరాయి దారు డు ఈ చార్జీలు చెల్లించాలా? యజమాని చెల్లించా లా? అనేది సమస్యగా మారింది. ఏడాది కాలంగా వినియోగించిన విద్యుత్ సర్వీసు సామర్థ్యాలను లెక్కగట్టి ప్రస్తుతం బిల్లులో ఏసిడిగా ముద్రిస్తున్నారు. వినియోగదారులు 2021 ఏప్రిల్ నుండి 2022 మార్చి వరకు 12 నెలల బిల్లులను మొత్తం కూడా 12తో బాగిస్తే వచ్చిన సగటు విలువను 2తో గుణిస్తారు. వచ్చిన మొత్తాన్ని అదనపు వినియోగడిపాజిట్ ఏసిడిగా బిల్లులో ముద్రించి వినియోగదారులపై భారాలు మోపుతున్నారు. నూతన సంవత్సరం కానుకగా ప్రజలపై ఈభారాల మోపడం దారుణమన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు పండుగ జరుపుకోవడానికి ఇప్పటికే ఇబ్బందులు పడుతుంటే అదనంగా భారం వేయడం అన్యాయమన్నారు. ఇప్పటికే ప్రజలకు పెరిగిన నిత్యావసర వస్తువులతోటి ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్క పై తాటికాయపడ్డ చందంగా ఏసిడి చార్జీలు మోపి ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఏసిడి చార్జీలను రదు చేసి ఏసీబీ చార్జీలు చెల్లించకపోయినా విద్యుత్ బిల్లు ను తీసుకోవాలని కింది అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. లేనియెడ ల పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటా లు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏం.చుక్కయ్య, మంద సంపత్, ధరావత్ భాను నాయక్ , తొట్టె మల్లేశం, రాజేందర్ ,యాకయ్య ,కిషోర్, వెంకట్, కుమారస్వామి, 100 మంది వినియోగదారులు పాల్గొన్నారు.

సమస్యల వలయంగా డీజీల్ కాలనీ

పైపులైన్ లీకేజీలు, డ్రైనేజీ సమస్యలతో అస్తవ్యస్తం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట 47వ డివిజన్ పరిధిలోని డీజిల్ కాలనీ వాసులు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,స్థానిక ప్రజప్రతినిధులు ప్రజా సమస్యలను మరిచారని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. ఇంటింటికీ బిజెపి కార్యక్రమంలో రావు పద్మ 4వ రోజు గురువారం 47వ డివిజన్ లో ఇంటింటికీ బిజెపి కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 47వ డివిజన్ పరిధిలోని డీజిల్ కాలనీతో పాటుగా పలు ప్రాంతాలలో ప్రతి ఇంటింటికి తిరుగుతు కేంద్ర ప్రభుత్వం వరంగల్ మహానగరంలో చేసిన అభివద్ధి పథకాలకు కేటాయించిన నిధుల పై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. డీజిల్ కాలనీ ప్రజలు సమస్యలతో నిత్యం సతమతం అవుతున్నారని, డ్రైనేజీ పైప్లైన్ లీకేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. కాజీపేట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారాన్ని మరిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గుండె విజయ రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు నవనగిరి నిర్మల, బిజెపి జిల్లా నాయకులు గడప శివ, 64వ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, 63వ డివిజన్ అధ్యక్షులు కరుణాకర్, బిజెపి డివిజన్ నాయకులు కమల్, కండురు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, యువమోర్చ నాయకులు శ్యాం, ఎర్రగొల్ల రాజు, రవితేజ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనులు పరిశీలించిన జెడ్పీ సీఈవో



నవతెలంగాణ-వేలేరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు -మనబడి పనులను జడ్పీ సీఈఓ ఎస్.వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. మన ఊరు మనబడి కార్యక్రమం లో భాగంగా మల్లికుదుర్ల, షోడాషపల్లి పాఠశాలలో నిర్మిస్తున్న టాయిలెట్స్ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. టాయిలెట్స్ నిర్మాణ పనులు త్వరితగతన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, గుత్తేదారుకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీకార్యదర్శులు,హెచ్ఎంలు, ఇంజనీ రిం గ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కమిషన్ చెక్కులను అందించిన కలెక్టర్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో డిసిఓ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వరి ధాన్యం 2021 లో కొను గోలు చేసిన కమిషన్, చెక్కుల ను కలెక్టర్ రాజీవ్ హనుమంతు, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేతుల మీదుగా సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ లకు సన్మానం చేసి చెక్కులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జెసి సివిల్ సప్లై, డిఎస్ఓడిఎం, డిసిఓ ఆఫీస్‌డిప్యూటీ రిజిస్టార్ నీరజ, తెలంగాణ సహకారశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్‌రావు, ఆడిట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దత్తత గ్రామంలో తాగునీటికి తండ్లాట

స్పందించని సర్పంచ్ - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దత్తత గ్రామమైన ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో గత వారం రోజులుగా నీళ్ల రాకపోవడంతో గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్రామ ఎంపిటిసి బీరం రజనీకర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో పనిచేయని మోటర్‌ని బావిలో నుండి బయటికి తీసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రజనీకర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మాట్లాడారు. నీటి సమస్యపై గ్రామ సర్పంచ్ స్పందన లేకుండా ఉన్నప్పటికీ కనీసం అధికారులు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని వారు వాపోయారు. అభివృద్ధి ప్రదాత అని చెప్పుకొని నాయకులతో జేజేలు కొట్టించుకోవడం తప్ప అభివద్ధి ఎక్కడ కనబడడం లేదని ఎద్దేవ చేశారు.వేల కోట్లతో మిషన్ భగీరథ వంటి పథకాలు కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం తప్ప ప్రజలకు ఉపయోగం లేదని అన్నారు.కాంట్రాక్టులపై శ్రద్ధ పెట్టిన ఎమ్మెల్యేకు రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన గుణపాఠం గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పరకాల ఎమ్మె ల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హనుమ కొండ లోని వారి నివాసంలో నడికుడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు బాధి తులకు గాను రూ.2,05, 500 ల విలువైన చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ పేద ప్రజల అభివృద్ధికిబాటలు వేస్తు కృషి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిండి పోయారన్నారు. బీఆర్ఎస్ ద్వారా దేశంలో మార్పు కోసం సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, సర్పంచులు పాలకుర్తి సదానందం, వంగ లక్ష్మీ రాజేందర్, సర్పంచులు, ఎంపిటిసిలు, భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దామెర : ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంగా మారిందని ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అన్నారు. గురువారం హనుమకొండలోని వారి నివాసంలో దామెర మండలానికి చెందిన ముగ్గురు లబ్దిదారు లకు రూ.57వేల విలువ గల చెక్కులను వ్యాధి బారినపడిన వారికి అందించడం జరిగినది . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభివద్ధికి బాటలు వేస్తూ కషి చేస్తున్నారని అన్నారు .

బిఆర్ఎస్ ద్వారా దేశంలో మార్పు కోసం సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్. మండల దళిత బంధు చైర్మన్ కష్ణమూర్తి .సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు అమానుషం

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-శాయంపేట

మహబూబాబాద్ జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటనను పురస్కరించుకొని విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం అమానుష చర్య అని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అభివర్ణించారు. సీఎం కేసీఆర్ పర్యటనను పురస్కరించుకొని విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా గురువారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ మేల్కొని రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల అడుగడుగునా అడ్డంకులు ఎదుర్కోవాల్సి వస్తుందని శ్రీకాంత్ హెచ్చరించారు.

గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ధర్మసాగర్

గంగపుత్ర హౌసింగ్ సొసైటీ 2023 సొసైటీ డైరీని గురువారం వారి వరంగల్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు డోలి రాజలింగం,పాలకమండలి సభ్యులతో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గంగపుత్ర హౌసింగ్ సొసైటీ నిర్విరామంగా ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుని దిగ్విజయంగా ప్రతి సంవత్సరం గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరీని రూపొందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ సొసైటీని ముందుకు తీసుకెళుతున్న పాలక మండలి సభ్యులను, ప్రమోటర్ల సేవలను మరువలేనివని ఈ సందర్భంగా వారు మెచ్చుకున్నారు.

వారి వారి సేవలను గుర్తించి,సొసైటీ ఆధ్వర్యంలో జ్ఞాపికలను ఇచ్చి, శాలువాలతో ఘనంగా వారిని సత్కరించారు. గంగపుత్ర హౌసింగ్ సొసైటీ పురోభివద్ధికి ప్రతి ఒక్కరూ కషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు పాక వీరస్వామి, కోశాధికారి ఉప్పలయ్య, శ్రీనివాస్,అనిల్ సొసైటీ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ పదవికి రాజీనామా

నవతెలంగాణ-వేలేరు

యూత్ కాంగ్రెస్ వేలేరు మండల అధ్యక్ష పదవికి వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ రాజీనామా చేసినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. రాజీనామా లేఖను హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ కి, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సింగపురం ఇందిరకి మెయిల్ ద్వారా, ఫ్యాక్స్ చేశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సైనికుడిగా, జంగా రాఘవరెడ్డి అభిమానిగా పార్టీలో పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఆయనకు వరించే అవకాశం ఉన్నట్లు అనుచర వర్గాలనుండి వినికిడి, ప్రచారం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బైరి అనిల్, అత్తెన రాజేందర్, యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు రణధీర్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు సలీం మాలిక్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు అక్కల ప్రశాంత్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్, యువజన నాయకులు భరత్, ప్రశాంత్, అరవింద్, వినయ్, కిరణ్, సురేష్ రాజు, రమేష్, అజయ్, కప సాగర్, రాకేష్, రాజేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా షిఫ్ట్‌ను మార్చాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబితండా గ్రామంచాయతీ పరిధిలోని రైతులకు విద్యుత్ సరఫరా షిఫ్ట్ వైజ్‌ను మార్చాలని రైతులు కోరుతున్నారు. ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సరఫరాను ఇవ్వడం ద్వారా లో ఓల్టేజ్ తో మోటార్లు నడవడం లేదని,అలాగే ట్రాన్స్‌ఫార్మర్ లు ఫీజులు కొట్టివేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు విద్యుత్ సరఫరాను రాత్రి 11 నుండి ఉదయం 5గంటల వరకు షిఫ్ట్ ను మార్చాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్ సరఫరాను సక్రమంగా అందించాలి : జాటోతు శ్రీనివాస్ నాయక్ మండల పరిధిలోని రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని,ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను విద్యుత్ అధికారులు పరిష్కరించాలని కోరారు.

ఖాళీల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని మోడల్ స్కూల్ లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6,7,8,9, 10 వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ జి . ఉషారాణి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జి .అనిత తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులు ఈనెల 9 వ తేదీ నుండి 15వ తేదీ వరకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని , 6 వ తరగతికి సంబంధించి 100 సీట్లు , 7 , 8 , 9 , 10 వ తరగతికి సంబంధించి ఖాళీ అయిన మిగతా సీట్లలో అవకాశం ఉంటుందని , ఈ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16, 2023 రోజున ఉంటుందని హాల్ టికెట్ డౌన్లోడింగ్ ఏప్రిల్ 8వ తేదీనాడు చేసుకోవాలని , అలాగే సెలక్షన్ అయినా విద్యార్థుల లిస్టు విడుదల మే 24 తేదీన ఉంటుందని సర్టిఫికెట్ వెరిఫికేషన్ , అడ్మిషన్స్ మే 25 నుంచి 31 తేదీ వరకు ఉంటాయని , జూన్ 1వ తేదీ నుండి విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

దూడల మల్లిఖార్జున స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గా బాలరాజు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపన పల్లి మల్లిఖార్జున స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్‌గా బెల్లం బాలరాజు ను నియమించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ దేవాలయ అభివద్ధికి ఎమ్మెల్యే సహకారంతో ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చేస్తానన్నారు. అంతే కాకుండా ఈ దేవాలయం ఇన్ని రోజులు కోర్టు కేసులో ఉన్నందున అభివద్ధి ఏమి జరగలేదని, ఇకపై గ్రామస్తుల సహకారంతో కోర్టు కేసులు అన్ని విరమించుకునేలా చూసుకుంటానని ఆయన అన్నారు. తద్వారా అభివద్ధి సాధ్యమని అన్నారు.ఐదుగురిని డైరెక్టర్లను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జడ్పీటీసి శింగులాల్,జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, సర్పంచులు పంజా మహేష్, రమేష్ తోటి దేవేందర్,సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్,టి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, ఉప సర్పంచ్ అశోక్ ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనకు నెక్కొండ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినీలు ఎంపిక



నవతెలంగాణ-నెక్కొండ

ఈ నెల 9 నుండి 11 వరకు నిర్మల్ జిల్లాలో జరిగిన 50వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన విద్యార్థినిలు బిందు, స్రవంతిలో 'మనకోసం గణితం' అనే ఉపఅంశంపై సీనియర్ విభాగంలో 'ఎన్ కోడింగ్ డీ కోడింగ్" 'అనే అంశాన్ని ప్రదర్శించి ప్రదర్శించినట్లు పాఠశాల హెచ్ఎం రంగారావు, గైడ్ టీచర్ బండారి రమేష్ తెలిపారు. దక్షిణ భారత దేశ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థినీలు ఈనెల 26న నుంచి 31 వరకు కేరళ రాష్ట్రంలో త్రిసూర్ లో జరిగే దక్షిణ భారత దేశబాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని గైడ్ టీచర్ రమేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు తతీయ బహుమతిని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నెక్కొండ ఎంపీపీ జాటోతు రమేష్, నెక్కొండ గ్రామ సర్పంచ్ యమునా రంజిత్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ వడ్డే రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందము విద్యార్థులను గైడ్ టీచర్‌ను అభినందించినారు.

కూలీ భూమి ఉపాధి రక్షణ కై పోరాడాలి

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యులుగా చేరి కూలీ భూమి ఉపాధి రక్షణ కై పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మండ రాజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సంఘ సభ్యత్వాన్ని ఇంటింటికి తిరుగుతూ కుటుంభంలోని సభ్యు లను సంఘంలో సభ్యత్వం చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సిద్ధించి 75 సంవత్సరాలు గడిచిన రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్న దేశంలోని సగభాగం ప్రజలకు చేతినిండా పని లేక పని ఉంటే కనీస వేతనాలు లేక అర్ధాకలితో జీవిస్తున్నారని, వీరికి సరియైన విద్య, వైద్యం, కూడు గూడు లేక అవస్థలు పడుతున్నారని వారన్నారు.

వ్యవసాయ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర కేంద్ర శాసనం తీసుకురావాలని జాతీయ గ్రామీణ ఉపాధి పనిని వంద రోజుల నుండి 200రోజులకు పెంచిరోజు వేతనం 600 ఇ వ్వాలని, రాష్ట్రంలో భూమిలేని పేదలకు మిగులు భూములను పంపిణీ చేయా లని, రేషన్ కార్డు పై 16 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి తోడుసు యాదగిరి, వెంకన్న, చంటి, మహిళా కూలీలు తదితరులు పాల్గొన్నారు.

టిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలో ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టిటిఎఫ్) జిల్లా నూతన క్యాలెండర్ ను గురువారం సంఘ నాయకులు ఆవిష్కరించడం జరిగింది. మండలంలోని అన్ని పాఠశాలల నందు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రూప్లా నాయక్, భూక్యా రాంజీనాయక్ అధ్యక్షతన క్యాలెండర్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం రాష్ట్ర బాధ్యులకు సమాచారం అందించి వాటి పరిష్కారం కోసం కషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరవత్ మంగీలాల్, బానోత్ లింగ్యా నాయక్, రాంబాబు, బి. కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐద్వా డివైఎఫ్ఐ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-గార్ల

సంక్రాంతి పండుగ ను పురస్కరించుకుని నేడు మండల కేంద్రం లో ఐద్వా డివైఎఫ్ఐల అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు అయా సంఘాల మండల కార్యదర్శి లు అలవాల సత్యవతి, వంగూరి కొండయ్య లు అన్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో గురువారం జరిగిన అయా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వివరాలను వెల్లడించారు.13 వ తేదీన ఉదయం 10 గంటలకు స్దానిక పోలీసు స్టేషను లో ఆవరణంలో మహిళల కు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తికలిగిన యువతులు, మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళల ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని,గెలుపొందిన విజేత లకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులుతో పాటు కన్సోలేషన్ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా,మండల అధ్యక్షురాలు లు కందునూరి కవితా, మల్లెల నాగమణి, డివైఎఫ్ ఐ నాయకులు బాదం రాజేష్, నకిరకంటి రవీంద్రనాథ్, వంగూరి రణధీర్, వంగూరి ప్రణయ్ తదితరులు ఉన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని 2023 లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని మాజీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జనవరి 26 వ తేదీన హత్ సే హత్ జోడో యాత్ర భద్రాచలం నుండి జరిగే యాత్రలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ప్రశ్నిస్తే కేసులు అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ ప్రజా సమస్యలు గాలికొదిలి ప్రజలను మాయచేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, మండల ప్రచార కార్యదర్శి, జగత్ రావు పేట ఎంపీటీసీ బానోత్ మోహన్ జీ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సీతరామయ్య, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, ఎంపీటీసీ లక్ష్మి, సర్పంచ్ లు కారం బాస్కర్, రామాకష్ణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మలా రెడ్డి, తీగల వేంకటయ్య, రామ్మూర్తి, గుగులోత్ రామకోటి, కష్ణ, రామదాసు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దవంగర

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ నూతన భవనం, పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసమీకరణ చేశారు. గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా సమకూర్చిన వాహనాల్లో మహబూబాబాద్ బహిరంగసభకు తరలివెళ్లారు. సభకు తరలిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, కాసాని హరీష్, బెల్లంకొండ సోమనర్సయ్య, బెల్లంకొండ యాకయ్య, కోట అశోక్, ఉపేందర్ ఉన్నారు.



అర్ధరాత్రి అరెస్ట్‌లు అప్రజాస్వామికం

మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్న పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం





నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు మహబాద్ పర్యటన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి, యువజన ప్రజా సంఘాల నాయకులను రాత్రి నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి అక్రమంగా ఇళ్లలోకి చొరబడి అప్రజాస్వామికంగా అరెస్టు చేశారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్రసమితి సభ్యులు బందు మహేందర్ ఆరోపించారు. తొర్రూరు డివిజన్లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ ను, కాంగ్రెస్ యూత్ నాయకులు కనుకుంట్ల కుమారస్వామి. అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్ తరలించారు.అదుపులోకి తీసుకోవడం అనైతిక చర్య, నాయకులు పోలీసుల కస్టడీలో ఉంటే తప్ప కెసిఆర్ జిల్లాలోకి అడుగుపెట్టలేకపోతున్నాడంటే ప్రభుత్వ యంత్రాంగా పనితీరు, ప్రజా సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో ఒకసారి కేసీఆర్ అత్మవిమర్శ చేసుకోవాలని ఆయన విమర్శించారు. బేషరతుగా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని ఇప్పటికైనా ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించి విద్యారంగ సమస్యలపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి ఆ సమస్యలు పరిష్కరించి ప్రజా సమస్యలపై దష్టి సారించి పరిష్కారం చేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

అక్రమ అరెస్టలతో పోరాటాలను ఆపలేరు

కొత్తగూడ : అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ చేస్తున్న అక్రమ అరెస్ట్ లతో ప్రజలకోసం చేస్తున్న మా పోరాటాలను ఆపలేరని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రూప్ సింగ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానుకోట జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తున్నందున బుధవారం అర్ధరాత్రి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసారని అరెస్ట్ చేసిన ప్రతి ఒక్కరిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం చేస్తున్న దమనకాండ రాజకీయాలను ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాల నేతలు ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉళ్లేంగుల రమేష్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు బానోత్ వినోద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు విరనేని వెంకటేశ్వర్లు, నాయకులు ప్రశాంత్, కట్రోజు బిక్షపతి, నరసింహ, ప్రవీణ్, నరేష్, వెంకన్న, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం నాయకుల ముందస్తు అరెస్టులు

గార్ల : మహ-బాద్ జిల్లా కేంద్రం లో నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించేం దుకు సియం కేసీఆర్ గురువారం ముఖ్య అతిధిగా హజరు అయిన సందర్భంగా తెల్లవారుజాము నుండే అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి స్టేషను లో నిర్బంధించారు.సియం కేసీఆర్ మాను కోట పర్యటన సందర్భంగా ఎలాంటి అందోళన లు,అల్లర్లు చోటు చేసుకో కుండ బుధవారం రాత్రి నుండే పోలీసులు అఖిలపక్షం పార్టీల నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి డోర్నకల్ పోలీసుస్టేషనులో ఉంచా రు. అరెస్టు అయిన వారిలో నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, జి.సక్రు, ధనియాకుల రామారావు, ఆర్. విమల్‌కుమార్ జైన్,ఠాకూర్, జగదీష్, లోకేష్ ఉన్నారు.

వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్ళిన వారు అరెస్టు

మండలంలోని రాంపురం పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మాను కోట జిల్లా కేంద్రం లో నూతనంగా నిర్మించిన జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభానికి వచ్చిన సియం కేసీఆర్ కు వినతిపత్రం అందించేందుకు వెళ్ళిన సిపిఎం, న్యూడెమోక్రసి పార్టీల నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, జడ సత్యనారాయణ లను పోలీసులు అదుపులోకి తీసుకుని జిల్లా కేంద్రం లోని పోలీసు స్టేషను లో ఉంచారు.

అక్రమ అరెస్టు లు అప్రజాస్వామికం

సమస్యలను పరిష్కరించాలని సియం కేసీఆర్ కు వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న అఖిలపక్షం నాయకులను పోలీసులు ముందస్తు గా అరెస్టు లు చేయడం అప్రజాస్వామికం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరి నాయక్‌లు గురువారం ఖండించారు.

కొత్తగూడ : ఆదివాసీ నాయకుల అక్రమ అరెస్ట్ లు అప్రజాస్వామికం అని ఆదివాసీ ప్రజాసంఘాల కమిటీ కన్వీనర్ కుంజ నర్సింగరావు అన్నారు. ఆదివాసీ నాయకుల అరెస్ట్ లకు నిరసన గురువారం మండలకేంద్రంలో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూ బాబాద్ జిల్లా , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పర్యటనకు వస్తున్న సందర్భంగ ఆదివాసీ సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సబబు కాదన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే ప్రభుత్వ అధినాయకుల పర్యటన సందర్భంగ ఆదివాసీల ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సింది పోయి ప్రజా సమస్యలు ఏకరవు పెట్టె ఆదివాసీ ప్రజా, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయించి ప్రజల సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వం అంటూ ఉదర కొట్టే మాటలు చెప్పడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి అలవాటుగా మారిందని విమర్శించారు.రాష్ఠం లోని ఆదివాసీలను అదోగతి పాలు చేసిన బీఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ఆదివాసీల సత్త ఏమిటో చూపెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ లు వజ్జ రవి , సిద్దబోయిన సంజీవరావు, పూనెం సందీప్ , సిద్దబోయిన కిషోర్ ,అలెం జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ భారీ బందోబస్తు మధ్య సీఎం సభ సక్సెస్

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పర్యటన పోలీసు భారీ బందోబస్తు మధ్య సక్సెస్ అయింది సుమారు 1600 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు ఎస్పీ శరత్ చంద్ర పవర్ పర్యవేక్షణలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు ఎప్పటికప్పుడు ఎస్పీ సమీక్షించారు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి, భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్న సందర్భంగా పోలీసు బలగాలు మహబూబాద్ జిల్లా కేంద్రాన్ని ఆధీనంలోకి తీసుకున్నాయి కలెక్టరేట్ ముందు పోలీసులు భారీగా మోహరించారు కలెక్టరేట్ ముఖ ద్వారం నుండి కాకుండా సభా ప్రాంగణానికి వచ్చే నాయకులకు విఐపి వీఐపీ ఉన్నప్పటికీ మీడియా ప్రతినిధులకు కూడా కలెక్టరేట్ ముఖ ద్వారం నుండి కాకుండా ముందే దారి మిరప తోటలో నుండి డైవర్ట్ చేశారు దీంతో గ్యాలరీ లోకి వెళ్ళవలసిన విఐపి లు వీఐపీలు మీడియా ప్రతినిధులు కొంత ఇబ్బందులకు గురయ్యారు గ్యాలరీల వారీగా సిఐ స్థాయి అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు సభా ప్రాంగణం అంతా ముఖ్య నాయకులతో కిక్కిరివడంతో ప్రాంగణానికి అవతలి వైపు



ఎండనుసైతం లెక్కచేయకుండా బిఆర్ఎస్ నాయకులు సభను వీక్షించారు. సీఎం పర్యటనకు ముగ్గురు ఎస్పి స్థాయి అధికారులు, నలుగురు అదనపు ఎస్పీలు, 17 మంది డిఎస్పిలు, 63 మంది సీఐలు, 160 మంది ఎస్ఐలు, 1600 మంది పోలీస్ వివిధ బలగాలు భారీ బందోబస్తులో పాల్గొన్నాయి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడం పట్ల పోలీస్ అధికారులు ఇప్పుడు పిలుచుకున్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు







నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. పాఠశాల ఆవరణలో ముందుగా భోగి మంటలు వెలిగించి నిత్య నూతన జీవితం ఆరంభించడానికి గుర్తుగా భోగిమంటల్లో పాత వస్తువులను వేశారు. విద్యార్థులపై యాకాంతం గౌడ్, విజయ దంపతులు రేగుపల్లతో భోగి పళ్ళు పోశారు. అనంతరం సంక్రాంతి అనగానే గుర్తుకు వచ్చే హరిదాసులు హరిలోరంగ హరి అంటూ చేతుల్లో చిరుతల కొడుతూ తలపై అక్షయపాత్ర ధరించి రావడం జరిగింది. విద్యార్థులు హరిదాసులకు రకరకాల కానుకలు సమర్పించారు. గంగిరెద్దులను చక్కగా అలంకరించి డోలు సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించిన విన్యాసాలు చాలా అద్భుతంగా జరిగినవి. విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషాధారణలతో పాఠశాలకు వచ్చి నత్యాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి అంటే సంక్రమణం (మారడం) అని అర్థం. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం వల్ల జరుపుకునే పండుగను మకర సంక్రాంతి అంటారన్నారు. రైతులు పంట చేతికి వచ్చిన ఆనందంలో సంక్రాంతి పండుగను తెలుగు సంప్రదాయంతో నిర్వహిస్తారన్నారు. ఆంధ్రులకు, తమిళలకు పెద్ద పండగ సంక్రాంతి అని ఇది మూడు రోజులపాటు జరుపుకుంటారన్నారు. మూడు రోజుల్లో మొదటి రోజు లిభోగిలి మంటలు వెలిగించి రేగుపళ్ళతో పిల్లలకు భోగి పళ్ళు పోస్తారన్నారు. రెండవ రోజు సంక్రాంతి రోజు కొత్త బట్టలు ధరించి పిండి వంటలు చేసుకుని పూజలు చేస్తారన్నారు. మూడో రోజు అయిన కనుమ రోజు పశువులను పూజించడం, గంగిరెద్దులను ఆడించడం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గంగారం : గంగారం మండలంలోని జీపీఎస్ టి డబ్ల్యూ రేపల్లె వాడలోని విద్యార్థుల కు సంక్రాంతి ముగ్గుల పోటీల సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను గురువారం ప్రధానోపాధ్యాయులు ముడిగ రామచందర్ . నిర్వహించారు.ప్రథమ బహుమతి జెజ్జరి సంజన, ద్వితీయ బహుమతి కొటెం బేబీ రిషిత, తతీయ బహుమతి మెంతిని అక్షిత లు గెలుపొందారు. బహుమతులను పాఠశాల ఉపాధ్యా యులు బహు కరిం చా రు, ఈ కార్యక్రమంలో ముడిగ సుధాకర్ సిఆర్‌పి జెజ్జరి వెంకటేశ్వర్లు అందించారు.

తొర్రూరు : తొర్రూరు పట్టణం లోని శ్రీ నలంద పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా విద్యార్థులు హరిదాసు వేశధారణలు, నత్య ప్రదర్శన లు, కోలాటాలతో అలరించారు. వివిధ రంగులతో రంగవల్లులు వేసి కనువిందు చేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. రవీందర్ మాట్లాడారు. పిల్లలకు పండుగ విశిష్టతపై అవగాహన కల్పించేందుకే ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ముందస్తుగా విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో సంస్థ అధినేత మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, మేనేజర్ చేతన్, రాంకీ, మహేష్, యాకన్న, అశ్విని, శ్వేతా రెడ్డి, యాకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

మండల విద్యాశాఖ అధికారి రాము



నవతెలంగాణ-తొర్రూరు/ తొర్రూరు రూరల్

బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ గుగులోతు రాము కోరారు.గురువారం మండలంలోని ఈదులకుంట తండా,నాంచారి మడూరులో, డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులోని గుడిసెలలో జీవనం సాగిస్తున్న కుటుం బాల వద్దకు వెళ్ళి విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి బయట పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పాఠశాలలకు వెళ్ళని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విద్యఆవశ్యకతపై సీఆర్పీలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ సర్కార్ ఆ దిశగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నదన్నారు. ప్రభుత్వ చర్యల తో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు క్యూ కట్టడంతో విద్యార్థుల సంఖ్య గతేడాది కంటే ప్రస్తుత విద్యా సంవత్సరం పెరిగినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి న్యాయం చేసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టితో కషి చేస్తున్నారన్నారు.బడి ఈడు పిల్లలు, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి బడుల్లో చేర్పించి ఉచిత నిర్బంధ విద్యను అమలు చేసేందుకు 2023-24 విద్యా సంవత్సరానికై బడి బయటి పిల్లల సర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు.6 నుంచి 14ఏళ్ల అలాగే 15 నుంచి 19 సంవత్సరాలు కలిగి ఉండి బడికి వెళ్లని వారి గుర్తింపునకు ప్రత్యేక సర్వేను చేపట్టామన్నారు. మండల వ్యాప్తంగా ఈ నెల 3న ప్రారంభమైన సర్వే 25వ తేదీ వరకు కొనసాగనున్నదన్నారు.సర్వే వివరాలను ప్రబంధ పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉన్నదని, ఇందుకు క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్(సీఆర్‌పీలు) ఆయా క్లస్టర్ కాంప్లెక్స్ పాఠశాలల పరిధిలో పక్కాగా సర్వే నిర్వహించి ఫలితం స్పష్టం చేసేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు హై స్కూల్ హెచ్‌ఎం బివి.రావు,సీఆర్పీ కల్పన తదితరులు పాల్గొన్నారు.

నియంతత్వ పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రంలో కొనసాగుతున్న నిర్బంధ, నియంతత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ జిల్లా పర్యటన నేపథ్యంలో మండలంలోని బీజేపీ ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదలచేశారు. ఈ సందర్భంగా రంగు రాములు గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. ఇది కేసీఆర్ నియంత్రత్వ, నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని విమర్శించారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తోందని, మచ్చుకైన ప్రజాస్వామ్యం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిపక్షాలను బెదిరింపులకు గురి చేస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్, జిల్లా నాయకుడు తలారి సోమయ్య, జలగం ఆనంద్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం అభ్యుదయ రైతు సంఘం భవనంలో గురువారం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ 1992-93 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అదే బ్యాచ్ లోని రంగాపురం గ్రామానికి చెందిన లెదర్ మల్లేశం ఇటీవల ప్రమాదంలో ముఖ్యంగా ఆయన కుటుంబానికి రూ.40వేలు ఆర్థిక సహాయాన్ని స్నేహితులంతా కలిసి ఆయన భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ బ్యాచ్ వెల్పేర్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు. అసోసియేషన్ గౌరవ మారగాని కష్ణ, శ్రీనాథ్, , సంతోష్, అధ్యక్షుడు లెంకలపల్లి రాజు, ఉపాధ్యక్షులుగా భగత్ సింగ్, శ్రీవిద్య ,వెంకన్నను ఎన్నుకున్నారు.

సీఎం కాన్వాయికి అడ్డుపడిన బీసీ జనసభ జిల్లా అధ్యక్షులు చల్లా గోవర్ధన్



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లా కేంద్రం పర్యటనలో నూతన కలెక్టరేట్ ప్రాంగణానికి విచ్చేస్తున్న సీఎం కేసీఆర్ కాన్వాయిని బిసి జనసభ జిల్లా అధ్యక్షులు చల్ల గోవర్ధన్ అడ్డుకునే ప్రయత్నం చేశారు అప్రమత్తమైన పోలీసులు వెంటనే అతన్ని అడ్డుకున్నారు అడ్డుకునే ప్రయత్నంలోపలు నినాదాలు చేశారు మహబూబాబాద్ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో సాగుచేసుకుంటున్న గిరిజనేతర్ల భూములకు హక్కు పత్రాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు అతన్ని అదుపులోకి తీసుకొని అక్కడి నుండి తరలించారు.

పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకై సీఎంకు వినతి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తొర్రూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు.జిల్లా కేంద్రంలో చేపట్టిన సమీకత కలెక్టర్ కార్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం సీఎంకు జెడ్పి ఫ్లోర్ లీడర్ వినతిపత్రం సమర్పించారు.దానికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ తెలిపారు.సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి దయాకర్ రావు నాయకత్వంలో తొర్రూరు మండలం అన్ని విధాల అభివద్ధి చెందుతుందని శ్రీనివాస్ తెలిపారు.విద్యా కేంద్రంగా తొర్రూరు ప్రాంతం విరాజిల్లుతోందని, ఇంటర్, డిగ్రీ, పీజీ, పలు వత్తి విద్యలు చదివేందుకు నిత్యం 20 వేలమంది వస్తున్నారని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల పట్టణంలో అందుబాటులో లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తే తొర్రూరు ప్రజలు సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుకు రుణ పడి ఉంటారని అన్నారు.



ప్రహరీ గోడ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పులిగిల్ల గ్రామంలో మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పులిగిల్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నూతన ప్రహరీ గోడకు గ్రామ సర్పంచ్ పాలకుర్తి సదానందం ముగ్గుపోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

నవతెలంగాణ-మట్టెవాడ

ఓరుగల్లు కలలకు పుట్టినిల్లని కాకతీయ కాలంలోనే కలలతో, సంక్షేమ పథకాలతో, తెలంగాణ ప్రాంతం తులతూగిందని అలాంటి ఓరుగల్లులో త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు జరగడం ఎంతో అభినందనీయమని కాకతీయ సంస్కృతిక పునర్జీవ నిర్మాణ కర్త, గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతులు కమలానంద భారతి స్వామి అన్నారు.మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఎన్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్, వాణి దంపతుల సౌజన్యంలో త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవ కార్యక్రమంలో భాగంగారెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం కలలు, దేవాలయాలు, సంస్కృతిని కాపాడేందుకు అనేక చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహన బాధ్యులు దిడ్డి కుమారస్వామి, రమేష్ బాబు, సంజయ్ బాబు, గుండేటి నరేందర్ కుమార్, మనోహర్, తోట నవీన్ కుమార్, గోపన్న, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ మాజీ కార్పొరేటర్లు జారితి రమేష్ పల్లం రవి, చింతాకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వాపూర్ గ్రామంలో బడి బయటి పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రధానోపాధ్యాయులు రావులరమేష్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సమగ్ర శిక్షణ తెలంగాణ వారు 5నుండి11 అలాగే 15నుండి 19 సం.ల వయస్సు గల బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలనే లక్ష్యంతో సర్వే నిర్వహించామని తెలిపారు. బడి ఈడు పిల్లలందరు బడిలోనే ఉండేటట్లు చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై సమాజంపై ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎస్.లక్ష్మి, సిఆర్పి నాగరాజు, దండు శ్రీకాంత్, రాజశేఖర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు ఆటల పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నేటి నుండి మూడు రోజులపాటు మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ ఆటల పోటీలు ఆత్మకూర్ ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఇనగాల యువసేన నాయకులు జక్కుల రజినీకాం త్, కూతురు మణికంఠ, శ్రీశైలం గురువారం తెలిపారు. ఈ క్రీడలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ బహుమతులతో పాటు షీల్డ్ అందజేయబడునని తెలిపారు.ప్రథమ రూ.8016లు, ద్వితీయ రూ.4016లతో పాటు షీల్డ్ అందజేయబడుతుందని తెలిపారు. కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు, క్రీడాకారులు సకాలంలో చేరుకొని విజయవంతం చేయాలనీ కోరారు.

కాంగ్రెస్ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

నవతెలంగాణ-రాయపర్తి



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామపార్టీ అధ్యక్షులు, పార్టీ అనుసంధాన సంఘాల నాయకులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి చేసిన కార్యాచరణ ప్రణాళికను, కార్యకర్తల సమన్వయ కోసం చేపట్టవలసిన పనుల గూర్చి పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ ఇల్లందుల భగవాన్, మండల ఉపాధ్యక్షుడు కుమార్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, బీసీసెల్ అధ్యక్షుడు రమేష్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ కుంట రమేష్, మండల యూత్ అధ్యక్షుడు మహమూద్, సీనియర్ నాయకులు మచ్చ నీలయ్య, యాదగిరి, మహేందర్ రెడ్డి, కష్ణ రెడ్డి, అయ్యగారు, గబ్బేట బాబు, మచ్చ రమేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-సంగెం



మండలం చింతలపల్లి గ్రామంలో నెల రోజుల క్రితం తాటి చెట్టుపై నుంచి పడి బొమ్మ సదానందం గౌడ్ అనే గీత కార్మికుడు ప్రమాద వశాత్తు గాయపడినట్లు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ తెలిపారు. సదానందం గౌడ్ గాయపడిన విషయం రాష్ట్ర బీసీ కార్పొరేషన్‌కు మోకు దెబ్బ జాతీయ కమిటీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్ దష్టికి తీసుకెళ్లగా దరఖాస్తు చేశారన్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15వేలు మంజూరు కాగా అట్టి చెక్ ఈ రోజు సదానందం గౌడ్ కు అందించినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఆర్థిక సహాయం మంజూరు చేసిన తాడి కార్పొరేషన్ చైర్మన్/బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బూర వెంకటేశంగౌడ్, ఎండి ఉదయ్, జెఏ పాముకుంట్ల రవీందర్ గౌడ్ కు రమేష్ గౌడ్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీడివో. వీరన్నగౌడ జన హక్కులపోరాట సమితి మోకు దెబ్బ జాతీయ ప్రచార కార్యదర్శి గుల్ల పెల్లి ఉమేందర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు దుడ్డే దామోదర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ బొమ్మ అశోక్ గౌడ్, ఎంపిటీసీ బొమ్మ పావని యుగంధర్ గౌడ్, డైరెక్టర్ పోశాల రమేష్‌గౌడ్, కోడూరివెంకన్న, బొమ్మ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పీచర గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

నవతెలంగాణ-వేలేరు

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర అధేశాల మేరకు వేలేరు మండలం పీచర గ్రామంలో సినియర్ నాయకులు మురావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపిటిసి జలతారు సంపత్ ఆధ్వర్యంలో పీచర గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మంతపురి రాజు, గౌరవ అధ్యక్షులు ఓర్సు సమ్మయ్య ఉపాధ్యక్షులుగా మండల వెంకటేష్, గడ్డె మనోహర్, ప్రధాన కార్యదర్శిగా చేట్కూరి తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా వేముల కష్ణ మూర్తి, బానోత్ శ్రీను కార్యదర్శులుగా కుంద్రా సంజీవ రెడ్డి, మడీపెద్ది రాకేష్, సలహాధరులుగా కర్ర మల్లారెడ్డి, శివరాత్రి మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎడపెల్లి రేణుక, మండల మల్లేష్ ,అంబీరు భూపతిరావు,ఈటుకల సమ్మయ్య లను ఎన్నుకున్నారు. కార్యక్రమం వేలేరు మాజీ ఎంపిటిసి కత్తి సంపత్, వేణుగోపాల్ రెడ్డి, జున్రు సంపత్, బత్తుల రాజయ్య, సూత్రపు కొమురయ్య, ఎస్కే పాషా,జలతారు శ్రీను,మండల సంపత్,నమోజు బ్రహ్మచారి,వేముల యాధగిరి,సూరయ్య,గొల్లెన స్వామి,గుండెల్లి అనిల్,ఎడపెల్లి నవీన్,కొయ్యడ రఘు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం సోమిడి గ్రామంనందు బహుజన్ సమాజ్ పార్టీ మహిళా జోనల్ కన్వీనర్ అడ్లూరి పద్మ ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలలో పాల్గొన్న మహిళలకు మొదటి మూడు బహుమతులు జాతీయ అధ్యక్షురాలు మయావతి పుట్టిన రోజు సందర్భంగా అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి ప్రత్యేకత చూసే ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం, బీఎస్పీ పట్ల మహిళలు చూపిస్తున్న ఉత్సాహాన్ని బట్టి బహుజన రాజ్యాదికరం త్వరలో రానున్నదన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటేరు చక్రీ, రాజేశ్వరి,లత, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరి కిషోర్, ఈసీ మెంబర్ దరిగి ధన్ రాజ్, హన్మకొండ మండల అధ్యక్షులు మామిడి నాగరాజు, చుంచు దివ్య ముదిరాజ్,మంద స్వరూప, రంజిత, దివ్య భారతి, మోనికా, వైష్ణవి, నాగమణి,రజిత, అనిత, సుమలత, స్వప్నవిద్యశ్రీ, శిరీష,మానస,మమత,శ్రతి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడాలి



18 నుండి 22 వరకు జాతీయ మహాసభలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-కాజీపేట

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ నాయకులు తొట్టే మల్లేశం ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తాలో సిఐటియు జెండాను జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఆవిష్కరించారు. సిఐటియు జిందాబాద్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలు జనవరి 18 నుండి 22 వరకు బెంగళూరు మహానగరంలో జరిగే మహాసభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. జాతీయ కమిటీ పిలుపు మేరకు కాజీపేట చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. సిఐటియు ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తుందని, దోపిడి సమాజం మార్పు కోసం ప్రజలను కార్మికుల్ని చైతన్యవంతులు చేస్తూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. 1970 లో ఏర్పడిన సిఐటియు 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని 17వ మహాసభలు జరుపుకుంటుందని, మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాల పై చర్చ జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలని బిజెపి ప్రభుత్వం కారు చౌకగా అమ్ముతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం మహాసభల్లో కార్యచరణ రూపొందిస్తున్నట్లు, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధానమంత్రి 8 సంవత్సరాల కాలంలో ఉద్యోగాలు ఎన్ని ఇచ్చారనేది ప్రజలకు చెప్పాలన్నారు. కార్మిక చట్టాలను మార్చి యాజమాన్యాలకు బడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్లను తీసుకొచ్చారని తక్షణమే వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు లేక కార్మిక చట్టాలు అమలు కాక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అఖిలభారత మహాసభల్లో చర్చించతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి సాంబయ్య ,రవీందర్, ఇల్లందుల రవీందర్, మాతంగి బాబు, నమిండ్ల సుభద్ర, హంస కష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిద్దాం : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-నర్సంపేట

ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్ నర్సంపేట పట్టణ కేంద్రంలో సిద్దార్థ కళాశాలలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సిద్దార్థ విద్యాసంస్థల యాజమాన్యం ప్రభాకర్‌రెడ్డి హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. విద్యార్థులు కష్టపడి బాగాచదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలన్నారు. కష్టపడి చదివితేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ దేశానికి పునాది లాంటివారు అని అన్నారు విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు.

చదువుతున్న విద్యతోపాటు సమాజంలో జరుగుతున్న అంశాలపై అవగాహన పెంచుకోవాలి అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యా వ్యవస్థను మొత్తం కార్పొరేటీకరణ చేయడం జరుగుతుందన్నారు అంతేకాకుండా విద్యావ్యవస్థలో మొత్తం మూఢత్వాన్ని తీసుకొచ్చి విద్యార్థులను అంధకారంలోకి తీసుకుపోయే ప్రయత్నాలు బీజేపీ ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేస్తుంది అన్నారు.

నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసే ఎస్ఎఫ్ఐకి మద్దతుగా విద్యార్థులు లోకమంతా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్, రాకేష్, మహేష్, అక్షయ, అక్షిత, తరుణ్, కిరణ్, విద్యార్థి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల తెలంగాణను బానిస తెలంగాణగా మార్చిన కేసీఆర్

కేయూ జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉద్యమాల తెలంగాణను బానిస తెలంగాణగా మార్చింది సీఎం కేసీఆరేనని కేయూ జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్ అన్నారు. సీఎం కేసీఆర్ మహబూబాబాద్ జిల్లాకు వస్తున్నాడనే కారణంతో కేయూ విద్యార్థి సంఘం నాయకులను కేయూ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఉద్యమాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బందీల తెలంగాణగా మార్చారని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులను కేయూ పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లా పర్యటనకు వెళ్లిన అక్కడి విద్యార్థి, యువజన సంఘాల నాయకులను, వివిధవామపక్ష విప్లవ రాజకీయ పార్టీల నాయకులను అక్రమంగా ముంద స్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామికమన్నారు.

కేసీఆర్ ప్రభుత్వ పాలనలో విద్యార్థి, యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు లేవని తీవ్ర మనస్థాపానికి గురై రెండు సంవత్సరాల క్రితం మహబూబాబాద్ జిల్లా గుండెంగా వాస్తవ్యులు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి బోడ సునీల్‌నాయక్ కుటుంబానికి ఆనాడు గిరిజన ప్రజాప్రతినిధులైన గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ కవిత, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం సునీల్ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియాతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ ఎందుకు అమలు చేయలేదో కేసీఆర్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు.

విద్యార్థి, యువతకు అలాగే తెలంగాణ ప్రజానీకానికి కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఏ జిల్లాకు పోయినా కేసీఆర్‌ను ఖచ్చితంగా అడ్డుకుంటామని వారుహెచ్చరించారు. విద్యార్థి, యువజన, రాజకీయ పార్టీల నాయకుల అక్రమ అరెస్టులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు, మేధావులు ప్రతిఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అడ్డుకోవాలని చూడటం కేసీఆర్ ప్రభుత్వ ఫాసిస్టు నిరంకుశ విధానాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కాకతీయ యూనివర్శిటీ విద్యార్థి సంఘాల నాయకులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహరావు,, కేయూ ఏబీవీపీ ఇన్చార్జి నిమ్మల రా జేష్, కేయూ బీఎస్ఎఫ్ అధ్యక్షులు కళ్ళపెల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో గంగిరెద్దుల గ్యాంగ్ దాడులు

• వేల రూపాయల డిమాండ్‌తో వేధింపులు • మాట వినకుంటే మూకుమ్మడి దాడులు • కట్టడికి బాధితుల వేడుకోలు





నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రామాల్లో గంగిరెద్దుల గ్యాంగ్ దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నా యి. వేలరూపాయల డిమాండ్‌తో ఇండ్ల ముందు వేధింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాట వినకుంటే మూకుమ్మడి దాడులకు పాల్పడుతున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైన పోలీసుల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గంగిరెద్దుల గ్యాంగ్ వేదింపులను కట్టడి చేసి బాదితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెలితే బాదితుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన నన్నేంశెట్టి మొండయ్య తన భార్య పద్మ సంవత్సరీకాన్ని ఇంట్లో నిర్వహించుకుంటున్నారు. కుటుంబ సభ్యులు అంతా కలిసి సంవత్సరీకం పనిలో మునిగి పోయారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారు ఝామునే గంగిరెద్దుల గ్యాంగ్ ఇంటి ముందర డప్పు వాయిస్తూ, పెడబొబ్బలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

దీంతో కుటుంబ సభ్యులు మనః శాంతి లేక శాంతి కార్యక్రమాలు నిర్పించలేక మనోవేదనకు గురి అయ్యారు. ఓపికతో శాంతి కార్యక్రమం తరువాత భోజనం చేసి వెళ్ళండి అని చెప్పినప్పటికీ గంగిరెద్దుల గ్యాంగ్ మాకు మొదలు మేమడిగినంత డబ్బులు ఇచ్చే వరకు మేము వెళ్ళేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. సరెలే ఉండనీయిలే అని ఎంత ఓపిగ్గా ఉన్నప్పటికీ వారి వేదింపులు ఎక్కువయ్యాయి.

గంగిరెద్దుల వారిని శాంతింప జేసే ప్రయత్నం చేసినప్పటికీ గ్యాంగ్ సభ్యులు రెచ్చిపోయి కుటుంబ సభ్యులపై మూకుమ్మడి దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. అయినా పర్వాలేదు ఎవరి పాపం వారికే అనుకొని వారి వేదింపులను భరించి వదిలివేయడం స్తానికులను కలచివేసింది. ఎంతో మంది బాదితులు గంగిరెద్దుల వారి వేదింపుల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటి వరకు ఎవరి ఇంటిపై ఇంత దారుణంగా దాడులకు పాల్పడిన ఘటనలు లేవని పోలీసుల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గంగిరెద్దుల గ్యాంగ్ నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇనుగాల మాకొద్దు... మరొక మంచి నేత కావాలి



నవతెలంగాణ-సంగెం

అమ్ముడుపోయే నాయకుడు మాకొద్దు, కార్యకర్తలను కాపాడే నాయకుడు కావాలి. హైదరాబాదులో ఉండిపక్షానికి, వారానికి, మాసానికి, వచ్చి తన అనుకూల వర్గ నాయకులతో తూతూ మం త్రంగా అలజడి చేసే నాయకుడు మా కొద్దు. పార్టీకి కార్యకర్తలకు సంబంధం లేకుండా తనకు అనుకూలంగా ఉన్న వర్గానికి పదవులు కట్టబెడుతూ జిల్లా అధ్యక్షుని ప్రమేయం లేకుండా మండల కమిటీని ఎన్నిక చేసినందున నిరసనగా గురువారం ఇనుగాల వెంకటరామిరెడ్డి పై కాంగ్రెస్ అధిష్టానానికి, రేవంత్ రెడ్డికి మండల కాంగ్రెస్ అసమ్మతి వర్గం మెమరాండం సమర్పించి వారి వ్యతిరేకతను తెలియజేశారు. అందుకు సమ్మతిం చిన రేవంత్ రెడ్డి త్వరలో మీ అభీష్టం మేరకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు మాజీ ఎంపీపీ బొమ్మల కట్టయ్య, కక్కెర్ల సదానందం తెలిపారు. ఈసందర్భంగా వారు హైదరాబాదు నుండి చెరవానిలో మాట్లడుతూ మండలం లో బీసీలు, ఎస్సీలు జనాభా ప్రాతిపదికన అధికంగా ఉన్నప్పటికీ లెక్కలోకి తీసుకోకుండా రెడ్డి సామాజి వర్గానికి చెందిన వారికి మండలపార్టీ అధ్యక్షుడు పదవి ఇవ్వడం బీసీ ఎస్సీలను అవమానపరిచినట్లే అని అన్నారు. అసలు గతంలో అనేక పార్టీలు మారి అధికారి పార్టీకి కొమ్ముకాస్తూ వారికి అనుకూలంగా నడుచుకునే వ్యక్తిని ఎన్నుకోవడం దేనికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా తనపంథా మార్చుకోవాలని కార్యకర్తలను పార్టీని కాపాడుకునే మంచి నాయకునికి పరకాల నియోజకవర్గ ఇన్చార్జిఇవ్వాలని రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. ఇప్పటివరకు తమ ఆస్తులు అమ్ముకొని పార్టీ కోసం కష్టపడితే, కాంట్రాక్టు పేరుతో లక్ష్మారెడ్డి డబ్బులను ఇవ్వకుండా అవమాన పరుస్తూ, మమ్మల్ని వదిలిపెట్టి,ఇతర పార్టీ నుంచివచ్చిన వాళ్లతో కుమ్ముక్కై, మాకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా మాకు తగిన న్యాయం జరగాలని రేవంత్ రెడ్డిని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీలు బొమ్మల కట్టయ్య, కక్కెర్ల సదానందం, మందాటి లక్ష్మారెడ్డి, చెవ్వ మొగిలి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, ఏలియా,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు యాకయ్య, తిరుపతి, సురేష్, భద్రయ్య, వీరన్న, యాకయ్య, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటో శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే రాష్ట్రంలో ధర్నాలు రాస్తారోకోలు అక్రమ అరెస్టులు ఉండవన్న ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రతిపక్ష నాయకులను అర్ధరాత్రి వారి ఇంటికి పోలీసుల పంపి ఒక్కరు అరెస్టులు చేయిస్తున్న ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ హెచ్చరిక చేస్తున్నామన్నారు. రేపు వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, అరాచకాలు చేస్తూ పోలీసు బలగాన్ని ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆపుతాను అనుకోవడం నీ భ్రమ కాంగ్రెస్ పార్టీ సైనికులు రాబోయే ఎన్నికల్లో నిన్ను గద్ద దించడం ఖాయం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయం కాంగ్రెస్ పార్టీ వార్డు స్థాయి నుండి గ్రామస్థాయి వరకు మండలస్థాయి వరకు బలమైన పునాదిగా ఉందనేగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమాలు చేయిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు ఉడుతల కష్ణ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, సురేందర్ రావు, సుధాకర్, రవి, వెంకన్న తదిరులు పాల్గొన్నారు.

హరితహారంలో విషపూరిత మొక్కలు ?

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోనిపలు గ్రామాలలో రోడ్డు ప్రక్కన దర్శనమిచ్చి మొక్కల పేరు 'కోనోకార్పస్' గల మొక్కలు గ్రామాలలో సుందరీకరణ కోసం రోడ్డు ఇరువైపులా విరివిరిగా పెంచుతున్నారు.అలాగే హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ మొక్కలు నాటడం జరిగింది. వీటి మూలంగా పర్యావరణానికి పలు విధాలుగా విపత్తులు కలుగుతుందని ముఖ్యంగా వీటి పుప్పొడితో ప్రజల్లో.ఆస్తమ ఎలర్జీ, శ్వాసకోశ వ్యాధులు వస్తాయని శాస్త్ర వేత్తలు తెలుపుతున్నారు. రోడ్డు ఇరువైపులా నిటారుగా, ఏపుగా, పెరిగి పచ్చదనంతో అందంగా ప్రజలకు దర్శనమిస్తూ కళకళలాడే ఈ మొక్క లెక్కలేనన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయంటే నమ్మశక్యం కాదు.ప్రభుత్వం కూడా ఈ మొక్క నిటారుగా ఏపుగా పెరిగి పచ్చదనంతో కళకళలాడుతుండడంతో.రాష్ట్రంలోనూ అనేక పట్టణాలలో ఈ మొక్కలను నాటారు.హరితహారంలో కూడా దీన్ని నాటుతూ వచ్చారు.అయితే దీని దుష్పరిణామాలు గుర్తించిన ప్రభుత్వం వీటిని హరితహారంలో వినియోగించవద్దని ఆదేశించారు. ఈ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయలేదు.

మొక్కలను తొలగిస్తాం : భాను ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి



ఈ మొక్కల దుష్పరిణామాలు ఆలస్యంగా వెలులోకి వచ్చాయి.అప్పటికే ఈ మొక్కలను గ్రామాలలో పచ్చదనం కోసం వినియోగించడం జరిగింది.ఈ మొక్కలను తొలగిస్తే గ్రామాలలో బోసిపోయినట్లు కనిపిస్తుంది.కాబట్టి త్వరలోనే ఈ మొక్కలను తొలగించి ఆ స్థానాల్లో వేరొక జాతి మొక్కలను నాటుతాం.

టికే తండాలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ



వర్షాకాలంతోపాటు అన్ని సీజన్లో రక్షిత మంచి నీటిని తీసుకోవ డంతో వ్యాధులు దూరమవడంతో పాటు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని టేకులకుంట తండా సర్పంచ్ మాలోత్ విజయ ప్రతాప్‌సింగ్ అన్నారు. మండలంలోని టేకులకుంట తండా గ్రామ పంచాయతీలో బాలవికాస చేసిన మినరల్ వాటర్ వాటర్ ప్లాంట్ను సర్పంచ్ విజయ ప్రతాప్‌సింగ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాంట్ మంజూరు చేసిన బాలవికాస్ జిల్లా కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డికి, సబ్ కో-ఆర్డినేటర్ ప్రసాద్‌లకు గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం, బాగోగులకు ఆరోగ్యం కోసం బాలవికాస వారు వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించడంతో పాటు సేవలు అదించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పరమేష్ నాయక్, వార్డు సభ్యులు మాలోత్ బాలాజీ, బానోత్ లలిత, తేజావత్ సుజాత, బాలకష్ణ ఎంపీటీసీ బాదావత్ దసురు నాయక్, కిషన్ నాయక్, మోహన్‌నాయక్, భూక్య హేమచందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-హసన్‌పర్తి

సీఎం కేసీఆర్ మహబూబాబాద్ పర్యటన సందర్భంగా కేయూ విద్యార్థి సంఘాల నాయకులను బుధవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో కేయూ పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా హాస్టల్‌లోకి చొరబడి అప్రజాస్వామికంగా వారి హక్కులకు భంగం కలిగించి తలుపులు బద్దలు కొట్టి అదుపులోకి తీసుకోవడం అనైతిక చర్య అని కేయూ విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. అక్రమంగా పోలీసుల అరెస్టును నిరసిస్తూ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ), బీఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కేయూ మొదటి గేట్ ముందు కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నాయకులు పోలీసుల కస్టడీలో ఉంటే తప్ప కేసీఆర్ జిల్లాలోకి అడుగుపెట్టలేక పోతున్నాడంటే ప్రభుత్వ యంత్రాంగా పనితీరు ప్రజాసమస్యలు ఏస్థాయిలో ఉన్నాయో ఒకసారి కేసీఆర్ ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. బేషరతుగా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని, ఇప్పటికైనా ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించి విద్యారంగ సమస్యలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి ఆ సమస్యలు పరిష్కరించి ప్రజా సమస్యలపై దష్టి సారించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మందనరేష్, బొట్లమనోహర్, మంద శ్రీకాంత్, కొము రాజు ప్రశాంత్, ఈర్ల తరుణ్, కొమురం నరేంద్ర, గణేష్, సురేందర్, రవీందర్‌లు పాల్గొన్నారు.

ఐనవోలు దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ తాత్కాలిక నియమకం

చైర్మన్ గా మజ్జిగ జయపాల్



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ను గురువారం తాత్కాలికంగా నియమించారు. వీరిని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎంపీపీ మధుమతి రవీందర్ రావు శాలువాల తో సన్మానించారు. ఆలయం సంప్రదాయం ప్రకారము నియమించారు. ఈ నేల13 నుండి జాతర ప్రారంభం కానుండున ఈ మేరకు 15 మంది సభ్యులను ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నియమించారు. ఇందులో ఒకరిని చైర్మన్ గా ఎన్నుకున్నారు.ఒంటిమామిడిపల్లికి చెందిన మజ్జిగ జయపాల్ ను చైర్మన్ నియమించారు. :ట్రస్ట్ బోర్డు సభ్యులు:మందపూరి రాజబాబు, పొన్న వీరస్వామి, బండి సాయిలు, రామిండ్ల స్వప్న, మేడేశెట్టి లక్ష్మణ్,ఆబర్ల సాయిలు,గోకరాజు, బొల్లెపల్లి వెంకటేశ్వర్లు, పాక ఉపేందర్, మండల సత్యం, చెవ్వు రాజు, ఎం.సమ్మిరెడ్డి, దుప్పెల్లి శారద(దాత) ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్(ఎక్స్ అఫీషియో సభ్యులు) సభ్యులుగా ఉన్నారు. ఈ ట్రస్ట్ బోర్డు పదవి కాలం ఒక సంవత్సరం ఉంటుంది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



వివేకానందుడి ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి











నవతెలంగాణ-హసన్‌పర్తి

స్వామి వివేకానందుడి ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకని పురస్కరించుకొని హెూప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వెళగందుల ముక్తేశ్వర్ సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా స్వామి వివేకనంద విగ్రహానికి కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్, ఎస్సై దేశిని విజయ్‌కుమార్, వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు కందుకూరి సంజీవ్, హెూప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వెలగందుల ముక్తేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులు, ప్రవచనాలు యువతరం స్ఫూర్తి నింపుకొని ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులని, విద్యాబుద్ధులు నేర్పే గురువులని గౌరవిస్తూ ప్రతి ఒక విద్యార్థి దేశభక్తిని చాటాలన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాల పట్ల ఆకర్షితులై తమ జీవితా లను దుర్భరం చేసుకోవద్దని హితవు పలికారు. ముఖ్యంగా యుక్తవయస్సులో ఉన్న బాలికలు ఆకర్షణకు లోనై చదువును దూరం చేసుకోవద్దని అన్నారు. మంచి విధివిధానాలను అనుసరిస్తూ దేశ అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. మద్యం, మత్తు, మాదక ద్రవ్యాలకి బానిసలు కాకుండా వాటిని తరిమికొట్టి మంచి పౌరులుగా, యువకులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చిత్రలేఖనం, వకత్వం, ఉపన్యాసం పోటీలను నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన హసన్‌పర్తి నవతెలంగాణ రిపోర్టర్ కందుకూరి సంజీవ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయురాలు సీత, స్వర్గరథం రథసారధులు పోలు సమ్మయ్య, కిరణ్‌లతో పాటు పారిశుద్య కార్మికులను సన్మానించి వారు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకనంద విగ్రహ ప్రదాత స్వర్గీయ మేచినేని సుజాతసంపత్, వెళగందుల భీష్మనాధం, శీలం యాదగిరి, హెూప్ సభ్యులు ఆకుతోట శాంతారామ్‌కర్ణ, ఓదెల నరేందర్, తోట సంపత్, అలేటి సత్య ప్రకాష్, మారపెల్లి రామచంద్రారెడ్డి, తాళ్లపెల్లి కుమారస్వామి, మేకల హరిశంకర్, తాళ్ల రమేష్, దాసరిరాజు, చెన్నూరి రవి, వెలుగటి తిరుపతి రెడ్డి, ఉప్పుల సురేందర్, శ్యామల సురేందర్, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులు

పర్వతగిరి : ఆధ్యాత్మిక గురువు, భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం పర్వతగిరి రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో లయోలా హైస్కూల్లో విద్యార్థులతో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్ రావు, స్కూల్ యాజమాన్యం, రామకష్ణ సేవాసమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పి నేటి యువతకు ఆదర్శవంతంగా నిలిచిన గొప్ప తత్వవేత్త స్వామి వివేకానంద అని పరకాల నియోజ కవర్గ బిజెపి ఇన్చార్జి పెసరు విజయ చందర్ రెడ్డి కొనియాడారు. గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మాట్లాడారు. భారతదేశాన్ని జాగతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలలో యోగ వేదాంత శాస్త్రాలను తన ఉపన్యాసం ద్వారా పరిచయం చేసిన గొప్పఖ్యాతి వారిదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిరంగి సంతోష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు,కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, వంగాల బుచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : విద్యార్థులు క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని తహశీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆల్టిట్యూడ్ పాఠశాలలో స్వామి వివేకనందుని 161వ జయంతి వేడుకలను పురస్కరించుకుని విద్య వినయ మహెూత్సవ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ నిర్వహించిన అనంతరం తల్లి తండ్రులకు విద్యార్థులు పాద పూజ చేసి పాదాభివందనాలు చేసుకున్నారు. దీంతో తల్లి తండ్రులతో పాటు పలువురు కన్నీటి పర్వాంతమైయ్యారు. అనంతరం తహశీల్దార్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా ఎంత ఎత్తుకు ఎదిగిన తల్లి తండ్రులను విస్మరించవద్దన్నరు. ప్రతి రోజు కన్నవారిని స్మరించుకున్నకే మీ దినచర్య చేపట్టాలన్నారు.సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల ప్రవర్తనను తల్లి దండ్రులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు.ప్రస్తుతం సమాజంలో జరుగు తున్న నేరాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. సెల్ ఫోన్ వినియోగం వల్ల చెడు మార్గాల వైపు వెళుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఎంపిడిఓ సునీత, ఎంఈఓ రవీందర్, పాఠశాల కరస్పాండెంట్ పుష్కురి కార్తిక్ రావు, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఆచార్య రమేష్ బృందం, ఉపాద్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మట్టెవాడ : స్వామి వివేకానందుడు యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడని ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు అన్నారు. స్వామి వివేకానంద 161వ జన్మదిన పురస్కరించుకొని ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవం లో భాగంగా గురువారం ఏవీవీ కళాశాల నుండి వరంగల్ ఎంజీఎం వరకు కళాశాల విద్యార్థులతో వివేకానంద ఆశయాలను ఆచరించే విధంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వివేకానంద స్ఫూర్తి తో ఉత్సాహంగా ర్యాలీ లి పాల్గొన్నారని భారతదేశ యువతకే కాకుండా యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమైన తన బోధనలతో భారతీయ తత్వము మన సంస్కతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటారని అంత గొప్ప మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. చికాగో లో జరిగిన ప్రపంచ మత సదస్సులో మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అని సంబోధిస్తూ ప్రపంచం మొత్తం ఒక కుటుంబమని అందులో సమస్త జీవరాశులు, మనుషులు,జంతువులు, వృక్షాలు, పర్యావరణాన్ని అన్నింటిని ఆదరించి ప్రేమించగల వ్యక్తిత్వం భారతీయ సంస్కతిలో ఉన్నదని గొప్పగా చాటారని అన్నా రు. అందుకే వివేకానందుడు ప్రపంచ యువతకు ఒక రోల్ మోడల్ గా ఆదర్శంగా ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరంజీవిగా ఉన్నాడన్నారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు నిచ్చల ,మదిని, శుభశ్రీ, రియాజ్, శశాంక్, కార్తికేయ, సాకేత్, ఆదిత్య, అశోక్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : భారతీయ ఆధ్యాత్మిక విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పిన గురువు, తన ఉపన్యాసాలతో జగతిని జాగతం చేసిన మహా మేధావి స్వామి వివేకానంద జయంతిని హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వేములపల్లి రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి, ప్రచార కార్యదర్శి ననుమాస కరుణాకర్, కార్యదర్శి తూటి శ్రీను, శ్రీధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సంతోష్,బాబు,భాస్కర్,రాములు, మల్లయ్య, రాంబాబు లు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని గురువారం రోజున రెడ్ క్రాస్ భవన్ లో చైర్మన్, పాలకవర్గ సభ్యులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత తమ లక్ష్యసాధన కొరకు వివేకానందుని మార్గాన్ని అనుసరించాలన్నారు. అనంతరం ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 10 మందికి న్యూట్రిషన్ కిట్లు పాలకవర్గం చేతులమీదుగా ఉచితముగా పంపిణి చేసినారు. ప్రతినెల 10 మందికి అందచేస్తున్నామని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ మరియు జిల్లా సంక్షేమ అధికారి సంయుక్త అద్వర్యం లో వద్ధాశ్రమము నిర్వహించడానికి ఎల్కతుర్తి మండలం లో ఒక ఎకరం భూమిని హనుమకొండ కలెక్టర్ కేటాయించారు. భూమికి సంబంధించిన పత్రము జిల్లా సంక్షేమ అధికారి సబిత గురువారం రోజున రెడ్ క్రాస్ కార్యాలయం లో పాలకవర్గం కు అందచేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి పాలకవర్గం కత్తతలు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు : ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపెల్లి శ్రీనివాస్ రావు, పెద్ది వెంకట నారాయణ గౌడ్, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె.కిషన్‌రావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవభారత సంఘటిత శక్తి

వడ్డేపల్లి హనుమకొండ పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో గురువారం రోజున స్వామి వివేకానంద పుట్టినరోజును ఎన్ఎస్ఎస్ విభాగం వారు కళాశాల ప్రధానాచార్యులు లెఫ్టినెంట్ డాక్టర్ బి. చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత స్వతంత్ర సంగ్రామానికి ముందు భారత దేశాన్ని మొత్తం సంఘటిత పరిచినటువంటి వ్యక్తిగా శ్లాఘించారు. నాటికి, నేటికి వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తిని నింపేవిగానే ఉండి దేశభక్తికి ప్రతీకలుగా సర్వకాల, సర్వావస్థల యందు ఉత్సాహ, ప్రోత్సాహాలను కలిగించేవి గానే ఉన్నాయని యువత వివేకానందుని చరిత్రను తప్పక చదవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుహాసిని, అకాడమిక్ కో -ఆర్డినేటర్, డాక్టర్ డి.పార్వతి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. రామకృ ష్ణారెడ్డి ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్స్ కే రాజేశ్వరి, రాజశ్రీ, రాధిక, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయ బందం పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ సభకు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తంగా ఇనుమడింపజేసిన చైతన్య మూర్తి అన్నారు. ఇతని జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని, వివేకానందుని జీవిత చరిత్ర ప్రతి ఒక్క యువత చదవాలని యువత చెడుమార్గం పట్టకుండా ఉండాలనీ అన్నారు. యువతకు జాతీయ యువజనోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశ అనంతరం హెచ్ఎంల ఆధ్వర్యంలో చర్లపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న యాదగిరి, కుమారస్వామి, పవన్, రవి లను సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులకు సర్పంచ్ అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగుల శ్రీదేవి, బాబురావు, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య , గ్రామ పెద్దలు భీముడి నాగిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాయపర్తి : గొప్ప ఆధ్యాత్మిక గురువు.. భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటి చెప్పిన సిసలైన దేశ భక్తుడు.. ప్రతీ పేదవాడు చదువుకోవాలని కష్టి చేసిన ఒకఆదర్శమూర్తి.. తన ఉపన్యాసాలు, బోధనలతో జాతిని జాగతం చేసిన తత్వవేత్త.. బ్రతికినంత కాలం ఎంతో ప్రగతిశీల జీవితాన్ని గడిపి ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానంద 16వ జయంతిని గురువారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలవాహనాలు వేసిన వాళ్ళు అర్పించారు. తదుపరి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బిక్షం నాయక్, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ నూనె అనిల్, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ ఎనగందుల శ్రావణ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, బీజేవైఎం నాయకులు దినేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : దేశం ఆధ్యాత్మికతకు ఆదర్శంగా యువతకు స్ఫూర్తిగా స్వామి వివేకానంద నిలిచారని వరంగల్ తూర్పు బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. జాతీయ యువ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం వరంగల్ పాపయ్యపేట చమన్ లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం నేటితరం యువతతో పాటు భవిష్యత్ తరాలకు భావిభారత పౌరులకు ఎల్లప్పటికీ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు యువతలో ఆత్మ ధైర్యాన్ని నింపిన మహెూన్నతమైన వ్యక్తిగా దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మహర్షి స్వామి వివేకానంద అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత రాణించాలని కోరారు. అంత గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద విగ్రహాన్ని రాయబారపు వెంకటేశ్వర్లు చమన్ లో ప్రతిష్టించడం వెంకటేశ్వర్ల కుమారులు వినోద్, ఆనంద్, దయానంద్, సహెూద రులు తండ్రి ఆశ యాలతో వివేకానంద సూక్తులు యువతలోకి తీసుకువెళ్లడం ప్రశంసించ విషయ మన్నారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 24వ డివిజన్ కార్పొరేటర్ రామ తేజస్విని ఆకుతోట శిరీష్ వరంగల్ ట్రాఫిక్ సిఐబాబులాల్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాకేష్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ అధ్యక్షులు రామ్ రెడ్డి, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : భారతి జూనియర్ , డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వివేకానంద 160వ జయంతి వేడుకలను గురువారం కళాశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు . కళాశాల చైర్మన్ డిగ్రీ ప్రిన్సిపాల్ జన్నపురెడ్డి అశోక్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కనకాచారి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జనపరెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వివేకానందునీ సేవలు మరవలేని అని,యువతరం వివేకానంద స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కట్ట వెంకన్న ,ఎండి గుంశావళి అధ్యాపకులు అనిల్ కుమార్, మధుకర్, నాగరాజు ,భాస్కర్, శ్రీనివాస్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : స్వామి వివేకానందుని బాటలో నడావాలని 31వ డివిజన్ న్యూశాయంపేట కార్పొరేటర్ మామిడ్ల రాజు అన్నారు. గురువారం 31వ డివిజన్ కార్యాలయంలో స్వామి వివేకానందుని జయంతి ని పురస్కరించుకొని కార్పొరేటర్ మామిడ్ల రాజు వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడిచి దేశానికి వెన్నుముకగా నిలవాలని స్వామి వివేకానందునీ ఆశయమని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత సన్మార్గంలో పయనిస్తూ దేశాభివద్ధికి పాటుపడాలని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న వివేకానంద విగ్రహానికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది లెక్కల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి తో కలిసి ఎస్సై వీరభద్రరావు పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద ఆశయ సాధనకు యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. తల్లితండ్రులు నడిచే మార్గంలోనే తమ పిల్లలు అనుసరిస్తారని, పెద్దలు సక్రమ మార్గంలో నడిచినప్పుడే పిల్లలు కూడా ఉన్నత శిఖరాలకు చేరుతారని తెలిపారు. భారతదేశం హిందూ దేశమని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన గొప్ప మేధావి అని కొనియాడారు.





ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, మాజీ సర్పంచ్ వలుపదాసు చంద్రమౌళి, నాయకులు రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి రామకష్ణ, ఎర్ర రాకేష్ రెడ్డి, గంగుల రమణారెడ్డి, సుమన్, నవీన్, సమ్మిరెడ్డి, సంజీవరావు, రవి, చంద్ర ప్రకాష్, సుదర్శన్, మురళి, దేవరాజు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

తొర్రూరు : నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మునిసిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. భారతదేశంలో జన్మించి, ఈ కర్మభూమి ఔన్నత్యాన్ని ప్రపంచానికి సగర్వంగా చాటిచెప్పిన మహెూన్నతుడు స్వామి వివేకానంద అన్నారు.యావత్ యువతను నిత్యచైతన్య దీప్తులను చేసేందుకు వివేకానందుడు పలికిన స్ఫూర్తి వాక్యాల్లో అంతులేని కొండంత బలం ఉందన్నారు. నేటి యువతకు దేశభక్తి, సమాజ సేవలో స్వామి వివేకానంద ఆదర్శమని అన్నారు. వివేకానంద బోధించిన అంశాలు పుస్తకాల రూపంలో ఉన్నాయని వాటిని చిన్నతనం నుంచే ప్రతి ఒక్కరూ ఆచరిస్తే వ్యక్తిగత అభివద్ధి, సమాజ సేవ, క్రమ శిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, తంగెళ్ళపల్లి వెంకటేశ్వర్లు , ఇమ్మడి రాంబాబు, తేరాల సోమన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ,కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, కొలుపుల శంకర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ , ప్రధాన కార్యదర్శి బోనగిరి శంకర్, గాంధీ నాయక్, జై సింగ్, శివకుమార్, కర్నే నాగరాజు, దారం కుమారస్వామి, సంఘ బాధ్యులు బుద్ధ శేఖర్ ,ప్రొద్దుటూరు రుద్రదేవ్, దీకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : స్వామి వివేకానందుని ప్రసంగాలే విశ్వ మానవాళికి ఆదర్శప్రాయుడిగా నిలిపాయని మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, అవుతాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి అన్నారు. వివేకానందుని జయంతి వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. యువతలో స్ఫూర్తిని నింపేలా స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను అనునిత్యం స్మరించుకుంటూ, ఆచరించాలని సూచించారు. స్వామి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, నిమ్మల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బిక్షపతి, ఏదునూరి యాకయ్య, వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, చంద్రమౌళి, అనుదీప్, సిద్ధు, మహేష్, ప్రశాంత్, సతీష్, సందీప్, యాకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం స్టేషన్ లో వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి 161వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వామి వివేకనంద చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఓలం గోవర్ధన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి వల్లబు వెంకటేశ్వర్లు, మంచన శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ ప్రధాన కార్యదర్శులు గ్రాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వర చారి ,బాలు నాయక్ కొమ్మాల వెంకటరెడ్డి, రడం వెంకన్న గౌడ్, పురుషోత్తం బొట్టు రమేష్, ధారావత్ శోభన్ నాయక్, జాటోత్ నరేష్ నాయక్, ఉప్పునూతల రమేష్, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-కాజీపేట

ఖాజీపేట మండలం మడికొండ ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.దక్షిణ భారతదేశం లోనే అతిపెద్ద పండుగగా ప్రసిద్ధి చెందిన సంక్రాంతి పండుగను ఏకశిల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ సందరిగా జరుపుకున్నారు. పాఠశాలలో దాదాపు 100 మంది విద్యార్థులు వివిధ రంగులతో తీర్చిదిద్దిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్రాంతి అందరికి సిరిసంపదలు, ఆరోగ్యమైన జీవితాన్ని ప్రసాదించాలని కోరుతూ చిన్నారులు లక్ష్మీపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సాంస్కతి సంప్ర దాయాలను విద్యార్థులకు తెలియజేయడానికి సంక్రాంతి సంబరాలు నిర్వహిం చినట్లు, ఇలాంటి కార్యక్రమాలు చిన్నారులకు మానసిక ఉల్లాసానికి దోహదప డుడుతాయి. ప్రతి ఒక్కరు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయభరత్‌రెడ్డి, వైవా ఎక్సపాల్ కంటకొరభూపతి, ఉపాధ్యాయులు దీపక్, ప్రతిమ, సౌమ్య, లావణ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : ఉడుత గూడెం ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలులను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. వివిధ రకాలైన రంగులతో ముగ్గులు వేశారు. ప్రథమ బహుమతి జాన్సీ నాలుగో తరగతి, ద్వితీయ బహుమతి బేబీ మూడో తరగతి గెలుచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, ప్రతికంఠం ఉమాదేవి, వార్డు మెంబర్ మమత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో శ్రీ వేద పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారంవిద్యార్థులకు ముగ్గుల పోటీలను హెచ్ఎం విజయ్ నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విద్యార్థులు పా ల్గొని రంగురంగులతో ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేద, సల్మా విద్యార్థులు పాల్గొన్నారు.

కాజీపేట : కాజీపేట రెహమత్ నగర్ సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో సంక్రాతి పండుగ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే సంస్కతిక ప్రదర్శనలు, భోగి మంటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్ఎం జోసెఫ్ సాంటోస్ మాట్లాడుతూ సంస్కతి సంప్రదాయాలను వి ద్యార్థులకు తెలియజేయడానికి సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.

మేలుహ రైసింగ్ సన్ హై స్కూల్‌లో

ఎన్జీవోస్ కాలనీ : ఫాతిమా నగర్ లోని మేలుహ రైసింగ్ సన్ హైస్కూల్లో గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏజీఎం శ్రీనివాస్ ప్రారంభించారు. సంక్రాంతి సంబరాల తో పాటు జాతీయ యువ దినోత్సవం పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. స్వామి



వివేకానంద అడుగుజాడల్లో నేటి తరం యువత నడవాలని, ఈ తరం యువతకు ఆదర్శప్రాయుడు స్వామివివేకానంద అని తెలిపారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు వేసిన సంక్రాంతి ముగ్గులు తెలుగు సాంప్రదాయాలు ఉట్టి పడేలా అందరిని ఆకర్షించాయి. ముగ్గులు వేసిన విద్యార్థులను ఏజీఎం శ్రీనివాస్ పేరు పేరున పలకరించి అభినందించి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంధ్య, వైస్ ప్రిన్సిపాల్ శాంతి కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయంలో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ రంగవల్లులు మన సంస్కతీ, సంప్రదాయాలకు ప్రతీకలని, ముగ్గులతో సజనాత్మకతను పెంపొందించుకోవచ్చు అని అన్నారు.అలాగే మండలం లోని కల్లేడ ఆర్ డి ఎఫ్ పాఠశాల,కళాశాలల్లో,మండల కేంద్రం లోని విజ్ డం పాఠశాలలో ప్రిన్సిపల్ దేవేందర్ ఆధ్వర్యం లో

పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో


హన్మకొండ చౌరస్తా : అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు మరియు సంక్రాంతి సంబరాలు ఈరోజు ఉదయం నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణం ముందు నిర్వహించిన ముగ్గుల పోటీలు మరియు సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మహిళా మోర్చా అధ్యక్షురాలు కేతిరెడ్డి విజయలక్ష్మి గార్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రావు పద్మ గారు మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలను పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ముగ్గుల పోటీల అనంతరం సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు విశేష స్పందనతో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మొదటి బహుమతి వి.స్వాతి రెండవ బహుమతి జి దివ్య మూడవ బహుమతి సాయి దీపిక కన్సోలేషన్ ఈ వరలక్ష్మి మరియు ప్రత్యేక గౌరవ విజేత పి వాణి గారు చేతులు లేకున్నా కాళ్లతో ముగ్గేసి ప్రత్యేక అభిమాన ఆదరణ గౌరవాన్ని క్యాష్ అవార్డు పొందినారు. అదేవిధంగా ముగ్గుల పోటీలలో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ప్రతి మహిళలందరికీ గౌరవ బహుమతులను అందరి విజేతలకు రావు పద్మ వల్లాల జగన్ గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది అనంతరం ముగ్గుల మధ్యలో పోయి రాళ్ల పెట్టి పొంగలి పొంగించి పరమాన్నమండి ప్రతి ఒక్కరికి పాయసం అందించి పండుగ వాతావరణంలో కోల్పోవడం జరిగింది తరువాత సాంప్రదాయ సాంస్కతిక ఆటపాటలతో లయన్ పద్మజదేవి మిత్ర బందం కోలహలను సష్టించారు. ఈ కార్యక్రమంలో దీప్తి తన ప్రత్యేక యాంకరింగ్ తో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చంద్రకళ, కార్యవర్గ సభ్యులు గిరిజ,అన్నపూర్ణ, దేవానందం, వాసుదేవా రెడ్డి, స్వర్ణలత, అనిల్ కుమార్టి, శ్రీనివాస్‌ఎం, సందీప్ రెడ్డి, టీ క్రాంతి, శ్రవణ్, ప్రవీణ్రా,జేష్ రెడ్డి, డేవిడ్, గణేష్, ప్రమోద్ రెడ్డి,రంజిత్ గౌడ్,మరియు అధిక సంఖ్యలో వాకర్స్ మహిళలు పెద్దలు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేసినారు.

ఎన్జీవోస్‌కాలనీ : సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు భారతదేశ సాంప్రదాయ పరంగా మన పండుగలు,ఆరోగ్యా సూత్రాలను అనుసరించి ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థు హరిదాసులు గంగిరెద్దు వేషధారణలో అలరించారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లులు వేసిన రంగుల హరివిల్లులు, భూమాతకు రంగురంగుల చీరలు చుట్టినట్లుగా కనిపించిందన్నారు. విద్యార్థినీ విద్యార్థుల ఆటపాటలతో నిజమే నా సంక్రాంతి శోభను తీసుకొచ్చాయని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి బ్రదర్ స్లీవారెడ్డి, రఘునాథ్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల డీజీ స్కూల్లో రంగోళి సంబురాలు



హనుమకొండ చౌరస్తా : గురువారం వరంగల్ శివనగర్‌లోని ఏకశిల డిజి స్కూల్లో రంగోళి ముగ్గుల పోటీలు ఎంతో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి పిల్లలకు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి పిల్లలు వేసిన ముగ్గులు చూసి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సకల జనులకు సంబరాన్ని అందించే పండుగ. ఇది రైతులకు వారి పంట చేతికి వచ్చి, ఆ కుటుంబం అంతా ధాన్యపు సిరులతో కళ కళలాడే పండుగ. ప్రతీ ఇల్లు ఈ సందర్భంలో పిండి వంటలతో నిండి పోతుంది. స్త్రీలు నెల రోజుల ముందునుండే వారి వాకిలి నిండా ముగ్గులతో అలంకరించి ఆనందిస్తారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గొబ్బెమల పాటలతో అన్ని ప్రాంతాలు అందరినీ సంతోషాలతో నింపుతాయి అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు వేసిన ముగ్గులను తిలకించి, వారికి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీ బేతి కొండల్రెడ్డి బేతి శైలజా రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లవకుమార్ , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

యూటీఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఈసం బుచ్చయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

రంగారెడ్డి జిల్లా మన్నెగూడ డిఎస్ఆర్ సాగర్ కన్వెన్షన్ హాల్లో 13,14 తేదీలలో జరుగు 5వ మహాసభలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఈసం బుచ్చయ్య, మండల అధ్యక్షులు సుతారి పాపారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. మహాసభల్లో విద్య రంగ స్థితిగతులను, ఉపాధ్యాయ సమస్యల పైన చర్చించి డాక్యుమెంటేషన్ ప్రిపేర్ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రమోషన్స్, ట్రాన్ఫర్స్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డిఏలు 317 జీవో తదితర ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలన్నారు. నూతన పిఆర్సికి సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఎల్ పద్మ, టీఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శి అల్లెం భాస్కర్, ఉపాధ్యాయులు ఏ స్వరూప, సుహాసిని, నాగమణి, జ్యోతి, వసంత, రవీందర్, గొంది రామచందర్, లక్ష్మి ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవి కన్నీళ్లే ఇంకుచుక్కలుగా...

కవిత్వం సృజించిన కవి అలిశెట్టి ప్రభాకర్ : కవి హృదయం

నవతెలంగాణ-జనగామ

కష్టజీవి కన్నీళ్లే ఇంకుచుక్కలుగా కవిత్వం సజించిన గొప్ప ప్రజాకవి,అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ అని జనగామ కవి హదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి అన్నారు. జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం జనగామ గ్రేయిన్ మార్కెట్ ప్రాంతంలో గల జరసం కార్యాలయంలో ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సభకు జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహా చారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సోమేశ్వరాచారి హాజరై మాట్లాడారు. తన జీవితకాలం ప్రజల పక్షాన నిలబడి అసమానతుల సమాజంపై ఎక్కుపెట్టిన కవిత్వం రాసిన కవి అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. కష్టజీవుల కన్నీళ్లే ఇంకు చుక్కలుగా నింపుకొని వారి బాధలను సూటిగా సమాజం మీదికి ఎక్కుపెట్టిన పొట్టి కవితల గట్టికవి అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. మొదటగా జరసం కవులు అలిశెట్టి ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జరసం ప్రధాన కార్యదర్శి ఆకుల వేణుగోపాలరావు, జి .వై. గిరి ఫౌండేషన్ చైర్మన్ జి కృష్ణ, తెలంగాణ సాహితీ జనగామ సాంబరాజు యాదగిరి, శ్రీ శ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, కవి హదయం ప్రధాన కార్యదర్శి గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, శ్రీ శ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శి కొట్టే శ్రీలత, జరసం కోశాధికారి అంబాల శివనాథ్ గౌడ్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్స్ విడుదల చేయాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యోగులు సొంత అవసరాల కొరకు వినియోగించుకునే సరెండర్ లీవ్ బిల్స్‌లను వెంటనే విడుదల చేయాలని డీటిఎఫ్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి శామంతుల వీరన్న డిమాండ్ చేశారు. గురువారం నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు తమ సొంత అవసరాలకు ఉపయోగించుకునే బిల్స్ తొందరగా విడుదల చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొంతమంది అనారోగ్య పాలై మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్స్ విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారన్నారు. ప్రతి నెల మొదటి తేదీ నాడు విడుదల కావాల్సిన నెలసరి వేతనాలు విడతల వారీగా విడుదల చేయడం చాలా శోచనీయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీనఎ వేతనాలు విడుదల చేయాలన్నారు. ఎంఈఓ సురేందర్. డి టి ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్ రాంబాబు,జిల్లా కౌన్సిలర్ సదయ్య,కార్యదర్శులు సదానందం,సునీత తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి : డీటీఎఫ్

నవతెలంగాణ- పాలకుర్తి

ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డీటీఎఫ్ పాలకుర్తి మండల శాఖ అధ్యక్షుడు చిదురాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం 2023సంవత్సరం నూతన క్యాలెండర్, డైరీలను ఎంపీపీ నల్లా నాగిరెడ్డి ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఖాళీలను కొత్త డీఎస్సీ ప్రకటించి నియామకాలు చేపట్టాలన్నారు. 317 జీవోను రద్దుచేసి ఉద్యోగుల స్థానికతను కాపాడాలన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుపరచి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగ్ మూడు డిఏలాను విడుదల చేసి పీఆర్సిని ప్రకటించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి ఎండి. షరీఫ్, మండల బాధ్యులు పి. కమలాకర్ రెడ్డి, ఎం.శ్రీనివాస్, డి.సూర్య ప్రకాష్, ఏ. శ్రీకాంత్, ఏ. వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, మధుకర్, సదానందం పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధమేనా ? : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

సీఎం కేసీఆర్ మాటలు నీటి మూటలని, దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమేనాని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య సవాల్ విసిరారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2018 ఎన్నికల్లో రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తానని రూ.25 వేలు మాత్రమే చేస్తే బ్యాంక్ వడ్డీలకు సరిపోలేదన్నారు. వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇస్తామని 9 గంటలు కూడా ఇవ్వలేని దుస్థిలో ప్రభుత్వం ఉందన్నారు. రైతుబంధు పై స్పష్టత లేకపోవడంతో 4 ఎకరాల రైతులు ఎదురుచూస్తున్నది నిజం కాదని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై తరుగు పేరుతో క్వింటాలు ధాన్యానికి 10 కిలోల కొత విధిస్తూ రైతులను నిండా ముంచుతున్నది బీఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్టంగా మార్చరాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. తమ నాయకుడు శ్రీదర్ బాబుపై కారుకూతలు కూస్తే సహించేది లేదన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ చెంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు సంగ్గెం రమేష్, వొన్న తిరుపతి రావు,వార్డు సభ్యులు శ్రీనివాస్, సది, నాయకులు అశోక్, చెంద్రయ్య, మదు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఎస్టీయూ నూతన సంవత్సర కాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి కోడిపాక రఘుపతి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ పటిష్టతతో పాటు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కార్యదర్శి కుర్రె ప్రవీణ్ శ్రీరాం రఘుపతి బొమ్మ రాజమౌళి, ఉపాధ్యాయులు శంకర్ నీలిమ విజయలక్ష్మి, కల్పన, సరళ ఉస్మానాలి సుదయ సదయ్య రామనారాయణ, చిరంజీవి కమరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాన చిట్యాల

మండల కేంద్రానికి చెందిన గంగాధరి రాజు(లడ్డు) ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం మిత్రుడి దశదినకర్మ రోజు పదవతరగతి మిత్ర బృందం తోటి స్నేహితుని కుటుంబానికి బియ్యం ఆర్థిక సహాయాన్ని అందించారు. మిత్రులు మాసు రమేష్, మటూరి లవన్,కట్కూరి రాజేందర్,దాసరపు సజన్,పుల్ల రమేష్, వెజ్జు నాగరాజు ,పెరుమాండ్ల రాజు,మాటూరి కుషన్, పుల్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.






అభినవ్, ఎస్పీ శరత్ చంద్రపవార్, మాజీ ఎంపీ సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ నెమరుగొమ్ముల సుధాకర్ రావు టిఆర్ఎస్ నాయకులు మారినేని వెంకన్న పరకాల శ్రీనివాస్ రెడ్డి కె ఎస్ ఎన్ రెడ్డి మారినేని రఘు తదితరులు ఉన్నారు.

అట్టహాసంగా కలెక్టరేట్ ప్రారంభం

తొలి బీఆర్ఎస్ కార్యాలయం మానుకోట నుంచి ప్రారంభం
సీఎం పర్యటన
ఆద్యంతం ఉద్రిక్తం.. ఉత్కంఠ
బస్సులో ప్రయాణించిన సీఎం కేసీఆర్
నీరుగారిన మానుకోట ఆశలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మారుమూల మానుకోట జిల్లాలో అధునాతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ అట్టహాసంగా ప్రారంభించారు. మానుకోటలో సీఎం బస్సులో ప్రధాన వీధులలో పర్యటించారు. మానుకోట ప్రజలు ఆశించినంత హామీలు నెరవేరకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురయ్యారు. ముందుగా హెలికాప్టర్లో శనేపురం గ్రామపంచాయతీలోని పొలాల వద్ద ఏర్పాటు చేసిన హెలికాప్టర్‌లో దిగారు. కలెక్టర్ ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న పాత కలెక్టరేట్ సమీపంలోని బీఆర్ఎస్ కార్యాలయానికి బస్సులో చేరుకున్నారు 12 గంటల 29 నిమిషాలకు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ కార్యాలయం చుట్టూ గార్డెనింగ్ చూసి అభినందించారు. జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవితను కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ కార్యాలయం నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్త కలెక్టరేట్ ప్రాంగ ణానికి సీఎం బస్సులో ప్రయాణించారు. అనంతరం కొత్త కలెక్టరేట్‌కు చేరుకుని పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఒంటిగంటకు కొత్త కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించారు. నూతన కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కలెక్టర్ చాంబర్ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ శశాంకను సీట్లో కూర్చోబెట్టి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడారు. సభ అనంతరం నూతన కలెక్టరేట్‌లో భోజనం చేసి అధికార యంత్రాంగంతో మాట్లాడి అక్కడి నుంచి హెలికాప్టర్ వద్దకు చేరుకుని భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు వెళ్లారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవితా నాయక్, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, బానోతు శంకర్‌నాయక్, హరిప్రియా నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపునేని నరేందర్, సీఎం సెక్రటరీ స్మితా సబర్వాల్, మహబూబాబాద్ జెడ్పీ చైర్మన్ బిందు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ డైరెక్టర్ బానోత్ రవికుమార్ జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ అభిలాష




విదేశీ విశ్వవిద్యాలయాల్ని వ్యతిరేకిద్దాం: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-జనగామ



విదేశీ విశ్వవిద్యాలయాలను వ్యతిరేకించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ బిక్షం అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న రైల్వే స్టేషన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సంక్రాతి సంబరాల్లో భాగంగా రంగోలి పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ధర్మభిక్షం పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగలో ఉత్సాహంగా ఉండాలని, చదువుతో పాటు సాంస్కృతికంగా ఎదగాలి అన్నారు. విద్యార్థులు విద్యా హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతి ఇచ్చేలా నిర్ణయం తీసుకోవడానికి ఖండించారు. మనదేశంలో ప్రపంచం గర్వించే లాంటి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఉన్న విదేశీ విశ్వవిద్యాలయాలను తీసుకురావడం ఎందుకని ప్రశ్నించారు. వీటితో భారతదేశ విద్యారంగాన్ని విదేశీయులకు తాకట్టు పెట్టడమే అన్నారు. దేశభక్తి గురించి గొప్పలు చెప్పే బీజేపీ ప్రభుత్వం విదేశీయులకు విద్య వ్యవస్థను అమ్మడం సిగ్గుచేటు అని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా చేసే పోరాటాలకు విద్యార్థులు కదిలి రావాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు డు సందీప్, ఉపాధ్యక్షుడు లవ కుమార్, ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో వర్కర్స్ ని పర్మినెంట్ చేయాలి

తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోహన్ రావు

నవతెలంగాణ- తాడ్వాయి

గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేస్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గౌరవమైన మోహన్రావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ముందు నిరసన సమ్మె చేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు తమ మద్దతు, సంఘీభావం తెలిపి మోహన్ రావు మాట్లాడారు. 76 రోజుల నుండి నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ స్పందిచకపోవడం దారుణం అన్నారు. డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేసి సెలవులతో కూడిన మొత్తం 12 నెలల జీతం ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో ఏ విధంగా మరణించినా వర్కర్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడి నాగలక్ష్మి, తిరుప నాగమణి, కుంజ సత్యవతి, ధనుసరి శాంత, పులుసం కొమ్మాలు, ఈక విజయ్, తదితర వివిధ ఆశ్రమ హై స్కూల్, హాస్టల్లో పనిచేస్తున్నగిరిజన వర్కర్స్ పలువురు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి రూ.3000 అందించాలి : వైఎస్సార్‌టీపీ

నవతెలంగాణ-ములుగు

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3000 చెల్లించాలని వైఎస్ఆర్‌టిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వైయస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తిరుపతి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి అమలు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం నిరుద్యోగులను మోసం చేసినట్లే అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా దిక్కు తోచని స్థితిలో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు కార్పొరేషన్ కింద నిధులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు కొండబోయిన దిలీప్, వెంకటాపురం మండల అధ్యక్షుడు బల్ల ప్రతాప్, రైతు



సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల ప్రవీణ్, పునేం సాయి తేజ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎండి అబ్బాస్, చేను నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ జిల్లా యూత్ అధ్యక్షుడిగా మధుకర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన విభాగ అధ్యక్షుడిగా దొండపాటి మధుకర్ రెడ్డిని నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని కష్ణ కాలనీకి చెందిన మధుకర్ రెడ్డి మొదటి నుండి వైయస్సార్ అభిమాని అని వైస్ రాజ శేఖర్ రెడ్డి పరిపాలన మళ్లీ తెలంగాణలో రావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి షర్మిల సమక్షంలో వైయస్సార్‌టీపీలో చేరడం జరిగిందని తెలిపారు. వైఎస్ఆర్ తనయ వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్రకు జిల్లాలో మధుకర్ రెడ్డి కీలకంగా పని చేశారని అన్నారు. పనితనాన్ని గుర్తించి వైఎస్ షర్మిల భూపాలపల్లి జిల్లా యువజన విభాగ అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. యువతకు ఎడపాది కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. నోటిఫికేషన్లు వేస్తూనే వాటిపై కేసులు వేసేవిధంగా కుట్ర చేస్తుందని తెలిపారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతానికి జిల్లా వ్యాప్తంగా కమిటీలు నియమకం జరుగుతున్నాయని, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.



ముందస్తు 'సంక్రాంతి' సంబురాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి పీవీఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్ పర్సన్ శ్రీలత రెడ్డి , డైరెక్టర్ లయన్ పప్పు వెంకట్ రెడ్డి సంక్రాంతి భోగి జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. ముగ్గుల పోటీలు, పతంగులు ఎగరవేత, రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకిర్యాలలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-జనగామ

జనగామ మండలంలోని వెంకిర్యాల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భోగి మంటలు ,బొమ్మల కొలువు, పొంగలి, చిన్నపిల్లలకు భోగి పండ్లు పోశారు. అంగన్వాడీలు పిండి వంటలు ప్రధానం చేశారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్, సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య, విద్యాకమిటి చైర్మన్ తాళ్ళపల్లి అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు నల్లా లలిత, బి.విద్యారాణి, బి. భాగ్య లక్ష్మి, సిహెచ్.జగదాంబ, ఆర్.స్వరూప, ఆయాలు ఎలేంద్ర, లక్ష్మి, ఆశా వర్కర్లు భాగ్య లక్ష్మి, యమున పాల్గొన్నారు.



రైతుల జీవితాల్లో కొత్త కాంతిని నింపాలి

స్పిక్ జోనల్ మేనేజర్ ఎస్.ఎస్ గడాచి

నవతెలంగాణ-మంగపేట :

సంక్రాంతి పండుగ సందర్భంగా రైతుల ఇండ్లల్లోకి వచ్చే కొత్త ధ్యాం రాశులతో వారి జీవితాల్లో కొత్త కాంతి నింపాలని స్పిక్ జోనల్ మేనేజర్ ఎస్.ఎస్. గడాచి అన్నారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం వికాస్ అగ్రీ ఫౌండేషన్ కార్యాలయంలో స్పిక్, గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ సమావేశం జాతీయ మిర్చీ టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గడాచి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతుల వ్యవసాయ వినియోగానికి అవసరమైనట్లుగా వివిధ పంటలకు అనువైన ఎరువులను స్పిక్, గ్రీన్ స్టార్ యాజమాన్యం ఉత్పత్తి చేస్తుందన్నారు. స్పిక్ కెమికల్ ఎరువులతో పాటు భూసారాన్ని పెంపొందించే సేంద్రియ ఎరువులను తమ సంస్థ రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. భూసారాన్ని పెంపొందించే సేంద్రియ ఎరువుల విక్రయంలో వికాస్ ఫర్టిలైజర్స్ ముందంజలో ఉండడం అభినందనీయమన్నారు. అనంతరం వరల్డ్ స్పైస్ కాంగ్రెస్ సదస్సుకి ఎంపికైన సాంబశివరెడ్డిని అభినందించి సంక్రాంతి కానుకగా నూతన వస్త్రాలను బహుకరించారు. స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కే.సత్యనారాయణ, స్పెషాలిటీ మేనేజర్ శ్రీనివాస రవి, వరంగల్ రీజనల్ మేనేజర్ జగదీష్ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్.పవన్ కుమార్ రెడ్డి, మార్కెటింగ్ అధికారులు శ్రీనివాస్, వినోద్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని రాజుపేట యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకుని నిర్వహిస్తున్న కబడ్డీ క్రీడలను ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు, యూత్ కాంగ్రెస్ యువజన నాయకుడు ధనసరి సూర్య, మణుగూరు ఎస్సై బట్ట పురుషోత్తం గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని, క్రీడల్లో క్రీడా స్ఫూర్తి చాటి విజయం సాధించాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో రాజుపేట యూత్ సభ్యులు పాల్గొన్నారు

'రేసింగ్ స్టార్'లో సంక్రాతి సంబరాలు..

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలోని రేసింగ్ స్టార్ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, ఆటపాటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మండల రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం'

నవతెలంగాణ-లింగాలఘనపురం



క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక దఢత్వాకి దోహదపడతాయని సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎడ్ల రాజు ఆధ్వర్యంలో గ్రామ స్థాయి సంక్రాంతి క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిబకనబర్చిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మోహన్, అశోక్, రవి, చందు, తదితరులు పాల్గొన్నారు.

'బ్రిలియంట్'లో ముందస్తు సంక్రాంతి..

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని పెద్దతూండ్ల బ్రిలియంట్ గ్రామర్ హస్కూల్‌లో బుధవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు తెలిపారు. సంక్రాంతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా వేడుకలు నిర్వహించామన్నారు. విద్యార్థుల వేషధారణలు, గొబ్బెమ్మలు, రంగవల్లుల ముగ్గులు ఆహూతలను ఆకట్టుకున్నాయి. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను గురువారం జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చంపక్ హిల్స్‌లో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ వద్ద రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసి చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా నాయకులు ఉడత రవి మాట్లాడారు. ఇందిరాగాంధీ మనవరాలుగా ఇందిరాగాంధీ కన్న కలలు నెరవేర్చడానికి ప్రియాంక గాంధీ కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడికే కష్ణ స్వామి, కట్ట కష్ణ, పంపర మల్లేశం, క్కర రాజశేఖర్, మీడియా ఇన్చార్జి పిట్టల సతీషు, సలేంద్ర శ్రీనివాసు, కడారి నగేష్, బిర్రు నరసింహులు, రవి,మర్తాల ప్రభాకర్, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.